


# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 345 | హైదరాబాద్ | సోమవారం | 02-06-2025 | పేజీలు: 08




అమెరికా నుండి తిరిగొస్తున్న

## ప్రభాకర్ రావు

సుప్రీంకోర్టు ఆదేశాలతో తిరిగొస్తున్న ప్రభాకర్ రావు

విచారణకు హాజరయ్యే తేదీగా జూన్ 5

కేసు భవితవ్యాన్ని నిర్ణయించనున్న విచారణ

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ సర్కార్

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

మృతుడు కనకయ్య పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివిస్తాం

బాధిత కుటుంబ సభ్యులకు రూ 5 లక్షల చెక్కు అందజేత


## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



హైదరాబాద్, జూన్ 01(ప్రజాక్షేత్రం)::

కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలం కాగా, గత ప్రభుత్వ పథకాలకు కోతలు పెడుతున్నట్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. వర్గల్ మండలం తునికి మక్త గ్రామానికి చెందిన కనుకయ్య టిఆర్ఎస్ రజిత ఉత్సవ సభకు వెళ్లి వస్తూ ప్రమాదవశాత్తు మరణించగా ఆయన కుటుంబ సభ్యులకు ఆదివారం రూ 5 లక్షల చెక్కు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఘనంగా జరిగినప్పటికీ దురదృష్టవశాత్తు కనకయ్య మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనకయ్య పిల్లలు ఆన్విక, శాన్విక లను

...మిగితా2లో



## డెలివరి చేసిన స్టాఫ్ నర్స్.. తల్లి బిడ్డా మృతి..

బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విషాదం

ప్రసవానికి వచ్చిన గర్భిణి, అప్పడే పుట్టిన బాబు మృతి

ఆయమ్మ సహాయంతో... డెలివరి చేసిన స్టాఫ్ నర్స్...

ఇద్దరూ కలిసి డెలివరి చేయడంతో తల్లి, బిడ్డ పరిస్థితి విషమం

02

## ఆయిల్‌పామ్ రైతులకు మోదీ షాక్

క్రూడ్ ఆయిల్ దిగుమతి సుంకం భారీగా తగ్గించిన కేంద్రం


27.5 శాతం నుంచి 17.5 శాతానికి తగ్గించిన వైనం

సుంకం తగ్గింపుతో ఆయిల్‌పామ్ రైతులకు తీవ్ర నష్టం

టన్నుకు సుమారు 3-4వేల వరకు ధర తగ్గే అవకాశం

ఓ వైపు పామాయిల్ సాగు ప్రోత్సహించాలంటూనే

మరోవైపు రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం



హైదరాబాద్, జూన్ 01(ప్రజాక్షేత్రం) :

ఆయిల్‌పామ్ రైతులకు కేంద్రం షాకిచ్చింది. సుంకం తగ్గింపు రూపంలో వారి నెత్తిన పిడుగు వేసింది. ప్రస్తుతం 27.5 శాతంగా ఉన్న ముడి పామాయిల్ దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గించింది. ఫలితంగా దేశంలోకి పామాయిల్‌తో పాటు ఇతర నూనెల దిగుమతులు పెరిగి, స్థానిక రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదని ఉద్యాన నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా సుంకాలను తగ్గించడంపై మండిపడుతున్నారు. క్రూడాయిల్ దిగుమతులపై గతంలో 5 శాతం సుంకం మాత్రమే ఉండటంతో దేశీయ ఆయిల్‌పామ్ రైతులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. దీంతో సుంకం పెంచాల్సిందేనంటూ రైతులతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సైతం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చాయి. దీంతో దిగొచ్చిన కేంద్ర

...మిగితా2లో

## నీళ్లు, నిధులు, నియామకాల పేరిట దోపిడీ

గత ప్రభుత్వంపై మల్లురవి విమర్శ

కాంగ్రెస్ హయాంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం కీలక నిర్ణయాలు : మల్లురవి





## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు జపాన్ ప్రతినిధులు

తెలంగాణ అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు

హైదరాబాద్‌కు చేరుకున్న జపాన్ కితాక్యూషూ సిటీ మేయర్ ప్రతినిధి బృందం

పర్యావరణ పరిరక్షణపై తెలంగాణ–జపాన్ మధ్య కీలక ఒప్పందం

## కాపు కాస్తడనుకున్నం.. కాష్టంలో పెడుతున్నడు!

భూములు లాక్కుంటే బతికేదెట్లా?

పిల్లలకు పెండ్లిళ్లు కూడా చేయలేం

రిజర్వాయర్‌కు భూసేకరణ ఆపాలి

పరిహారం ఇవ్వాలని డిమాండ్

సీఎంపై ఇర్విన్ రైతుల ధ్వజం

రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా



## తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్..

యూపీఎఫ్ నూతన కార్యవర్గం ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత

కన్వీనర్ గా బొల్లా శివశంకర్, అడ్వైజర్ గా రామచందర్ రావు

జాగృతి కార్యాలయంలో యూపీఎఫ్ నాయకులతో సమావేశం



## ముస్లిం ఓటు బ్యాంకు కోసమే మమతాబెనర్జీ ఆరాటం..

"సిందూర్", "వక్ఫ్ చట్టాన్ని"పై వ్యతిరేకత..

ముస్లిం ఓటు బ్యాంకు కోసమే మమతా బెనర్జీ ప్రయత్నం..

అందుకే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ చట్టంపై వ్యతిరేకత..

బంగ్లాదేశీ చొరబాట్లను ప్రోత్సహిస్తున్న టీఎంసీ..

మమతపై విరుచుకుపడిన అమిత్ షా..



## సీఎం రేవంత్‌కి ఒక కన్ను రాహుల్ గాంధీ మరోకన్ను నరేంద్ర మోడీ..

రేవంత్ రెడ్డి కూడా రెండు కళ్ళ సిద్ధాంతం తో పని చేస్తున్నారు

ఒక కన్ను రాహుల్ గాంధీ అయితే మరోకన్ను నరేంద్ర మోడీ

అందుకే సీఎం ఎన్ని తప్పులు చేసినా ఇద్దరూ వెనుకేసుకొస్తున్నారు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు



# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ..



**హైదరాబాద్ జూన్01(ప్రజాక్షేత్రం):** పద్మశ్రీ పురస్కారగ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదివారం ఉదయం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మందకృష్ణ మాదిగను సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా సామాజిక న్యాయం తో పాటు ఎస్సీ వర్గీకరణ కృషిని సీఎం ఎంతగానో కొనియాడారు. ఇరువురు నేతలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ప్రస్థానంతో పాటు ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమంలోని కీలక ఘట్టాలను, ఎదురైన సవాళ్లను, గత అనుభవాలను మంద కృష్ణ మాదిగ సీఎం రేవంత్తో ప్రస్తావిస్తూ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# కాపు కాస్తడనుకున్నం.. కాష్టంలో పెడుతున్నడు!

- భూములు లాక్కుంటే బతికేదెట్లా?
- పిల్లలకు పెండ్లిళ్లు కూడా చేయలేం
- రిజర్వాయర్‌కు భూసేకరణ ఆపాలి
- పరిహారం ఇవ్వాలని డిమాండ్
- సీఎంపై ఇర్విన్ రైతుల ధ్వజం
- రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా

హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాపు కాస్తడనుకున్నాం... కానీ మమ్మల్ని కాష్టంలో పెట్టే పరిస్థితి తీసుకువస్తున్నడు. తమ ఊరిప్రక్కనే ఉన్న నాయకుడిని ముఖ్యమంత్రిగా గెలిపిస్తే కష్టాల నుంచి బయట పడేస్తడనుకున్నం. కానీ కొనితెచ్చుకున్న రేవంత్‌రెడ్డి మాకు కొత్త కష్టాలు తీసుకువస్తడనుకోలేదు అని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు.

వివరాల్లోకి వెళ్తే ఇర్విన్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన రిజర్వాయర్ ప్రతిపాదనలను రద్దుచేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తమ భూములను తమకు ఇప్పించాలని కోరుతూ రైతులు శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 1,070 ఎకరాల్లో రిజర్వాయర్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నదని, అధికారులు రాత్రిపూట డ్రోన్లతో సర్వేలు చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు.

రహస్య సర్వేల ద్వారా అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రిజర్వాయర్ ఏర్పాటును రైతులు వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఇర్విన్ గ్రామంలో భూమి మార్కెట్లో ఎకరానికి రూ.కోటి ధర పలుకుతున్నదని, ప్రభుత్వం మాత్రం ఎకరానికి రూ.8లక్షలు ఇస్తామని చెప్తున్నదని వాపోయారు. ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని స్పష్టంచేశారు. రిజర్వాయర్ ఏర్పాటు వలన రైతులకు ఏమాత్రం ప్రయోజనం ఉండదని, భూస్వాములకు, ముఖ్యమంత్రి బంధువులకే ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. భూమికి బదులుగా భూమి లేదా మెరుగైన పరిహారం ఇస్తేనే భూసేకరణకు అంగీకరిస్తామని స్పష్టంచేశారు.

> **భూమిని నమ్ముకుని బతికేటోళ్లం**
>
> మేం భూములను నమ్ముకుని బతికేటోళ్లం. కానీ ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసమో మా భూములను తీసుకుంటే ఎలా బతకగలం. కూలీనాలీ పనులకు వెళ్లలేని పరిస్థితి వస్తుంది. భూములు లేకపోతే పిల్లలకు పెళ్లిళ్లు కూడా చేయలేం. మా ఊరి ప్రక్కన ఉండే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే, మా గ్రామాన్ని ఆదుకుంటాడని అనుకున్నాం. కానీ మమ్మల్ని కష్టాల్లోకి నెట్టేశాడు. మా గ్రామంలో రిజర్వాయర్ ఏర్పాటును రద్దుచేయాలి. లేదంటే భూమికి బదులుగా భూమి ఇవ్వాల్సిందే
>
> **-నర్సమ్మ, ఇర్విన్ గ్రామరైతు**

# డెలివరి చేసిన స్టాఫ్ నర్స్.. తల్లి బిడ్డా మృతి..

- బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విషాదం
- ప్రసవానికి వచ్చిన గర్భిణి, అప్పుడే పుట్టిన బాబు మృతి
- ఆయమ్మ సహాయంతో... డెలివరి చేసిన స్టాఫ్ నర్స్...
- ఇద్దరూ కలిసి డెలివరి చేయడంతో తల్లి, బిడ్డ పరిస్థితి విషమం

హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : హైదరాబాద్ బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది. ప్రసవానికి వచ్చిన గర్భిణి, అప్పుడే పుట్టిన బాబు మృతి చెందారు. స్టాఫ్ నర్స్ గర్భిణీ స్త్రీకి డెలివరి చేసింది. ఆయమ్మ సహాయంతో.. ఇద్దరూ కలిసి డెలివరి చేయడంతో తల్లి, బిడ్డ పరిస్థితి విషమంగా మరి మృత్యువాత పడ్డారు.. తల్లీబిడ్డ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని సంగారెడ్డి కి చెందిన బాధితురాలు అరుణ (22) బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆస్పత్రి వైద్యులు నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారు .. ముందే అన్ని టెస్టులు చేయించుకుని రావాలని.. కానీ అప్పటికప్పుడు వచ్చి డెలివరి అంటే ఇలానే అవుతుందని సమాధానమిచ్చారు. వీక్ ఎండ్ కదా అని ఇంటికి తొందరగా వెళ్ళామని డ్యూటీ డాక్టర్స్ చెబుతున్నారు.

అయితే ఈ అంశంపై డిలివరీ చేసి స్టాఫ్ నర్స్ తన స్పందించింది. "పురిటి నొప్పులతో గర్భిణీ, తన తల్లి 30న రాత్రి 7 గంటలకు వచ్చారు.. నొప్పులతో అల్లాడుతోంది.. నిలోఫర్ తీసుకెళ్ళండి అని చెప్పాను.. అప్పటికే నొప్పులు మరింత ఎక్కువ అయ్యాయి.. హాస్పిటల్ లో నేను, ఆయమ్మ తప్ప ఎవరూ లేరు.. ఇద్దరం కలిసి డెలివరి చేశాం.. మగ బిడ్డ పుట్టాడు. పుట్టిన బిడ్డ ఏడ్వక పోవడంతో.. అంబులెన్స్ లో నిలోఫర్ కి తరలించాం.. తల్లి ని హాస్పిటల్ లోనే ఉంచుకున్నాం. ఓ గంట తర్వాత తల్లి చనిపోయింది.. నిలోఫర్ కి వెళ్ళే లోపు బాబు కూడా చనిపోయాడు.. నేను డెలివరి ప్రాసెస్ అంతా కరెక్ట్ గానే చేశాను.." అని స్టాఫ్ నర్సు వెల్లడించింది.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మొదటిపేజీ తరువాయి

రెసిడెన్షియల్ పాఠశాలలో చదివించడంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించగా, ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని అన్నారు. కార్యకర్తలు, ప్రజల్లో ఆత్మవిశ్వాసం, భరోసా కల్పిస్తూ ప్రతిక్షణం అండగా ఉంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి దొంగ కేసులు, దొంగ మాటలతో పబ్బం గడుపుకుంటుండగా, కెసిఆర్ కిట్టు, రైతుబంధు, పంట రుణమాఫీ వంటి పథకాలు అటకెక్కినట్లు విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేయగా, జహీరాబాద్ ఆసుపత్రిలో సెల్ ఫోన్ లైటు తో చికిత్స చేయడం సిగ్గుచేటని నిలదీశారు. కాగా గత కెసిఆర్ ప్రభుత్వానికి భిన్నంగా ఆసుపత్రుల్లో మందులు, సూదులు, డీజిల్ లేకపోవడం కాంగ్రెస్ పాలన తీరుకు అద్దం పడుతుందని ఎద్దేవా చేశారు. గజ్వేల్ లో రూ 30కోట్ల వ్యయంతో వంద పడకల మాతా శిశు ఆసుపత్రి ప్రారంభించగా, వినియోగంలోకి తేవడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు బాధపడుతూ మార్పు కోరుకుంటుండగా, ఐదేళ్లపాటు ఈ దరిద్రపు పాలన తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి బాలు యాదవ్, వర్గల్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు, నిధులు, నియామకాల పేరిట దోపిడీ

- గత ప్రభుత్వంపై మల్లు రవి విమర్శ
- కాంగ్రెస్ హయాంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం కీలక నిర్ణయాలు : మల్లు రవి

హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. రేపటితో (జూన్ 2) 11వ తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా మల్లు రవి, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక న్యాయ కార్యక్రమాలను వివరించారు. మల్లు రవి మాట్లాడుతూ, "తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను గత ప్రభుత్వాలు విస్మరించాయి. నీళ్లు, నిధులు, నియామకాల పేరిట ప్రజలను మోసం చేశాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామాజిక న్యాయం లక్ష్యంగా పాలన కొనసాగుతోంది," అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన చర్యలలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 25 లక్షల మంది రైతులకు రూ. 22,000 కోట్ల పంట రుణాలను మాఫీ చేసినట్లు మల్లు రవి చెప్పారు. ఇది రాష్ట్ర రైతాంగానికి పెద్ద ఊరటగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 200 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసింది. కుల, మతాలతో సంబంధం లేకుండా ప్రతి పేద విద్యార్థి గుణాత్మక విద్య పొందేలా వీటిని తీర్చిదిద్దినట్లు తెలిపారు. అలాగే, 7 లక్షల మంది విద్యార్థులకు 40 శాతం మెస్ ఛార్జీలు, 200 శాతం కాస్మెటిక్ ఛార్జీలు పెంచినట్లు చెప్పారు.

ఎస్సి, ఎస్‌టి, మైనారిటీ యువతలో 5 లక్షల మందికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ. 6 వేల కోట్లతో పథకాలు రూపొందించినట్లు తెలిపారు. ఇదే విధంగా, "గిరి సౌర జల వికాస్" పథకానికి రూ. 11,600 కోట్ల నిధులు కేటాయించారని వెల్లడించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 కోట్ల 5 లక్షల మంది పేదలకు సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతోంది. "తెలంగాణను ఏర్పాటుచేసిన సోనియా గాంధీ ఆశయాలకు అనుగుణంగా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది," అని మల్లు రవి తెలిపారు. పలు సామాజిక హితం కలిగించే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

# అమెరికా నుండి తిరిగొస్తున్న ప్రభాకర్ రావు

- సుప్రీంకోర్టు ఆదేశాలతో తిరిగొస్తున్న ప్రభాకర్ రావు
- విచారణకు హాజరయ్యే తేదీగా జూన్ 5 కేసు భవితవ్యాన్ని నిర్ణయించనున్న విచారణ

హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో A1గా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి స్వదేశానికి రాబోతున్నట్లుగా ప్రకటించారు. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆయన ఈ నెల 5న విచారణకు హాజరుకాబోతున్నట్లుగా ఇవాళ ఉదయం కేసు ఇన్వెస్టిగషన్ టీమ్‌కు ముందస్తు సమాచారం అందజేశారు. అదేవిధంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు పూర్తిగా సహకరిస్తానని సుప్రీం కోర్టుకు ప్రభాకర్ రావు ఓ అండర్‌టేకింగ్ లెటర్‌ను కూడా మెయిల్ ద్వారా పంపారు.

కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరుచేస్తేభారత్‌కు తిరిగివస్తానంటూమాజీఎస్ఐబీ చీఫ్‌ప్రభాకర్‌రావుగతంలోతెలంగాణహైకోర్టులోపిటిషన్ దాఖలు చేశారు. అయితే, కేసులో సుదీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ మే2న తీర్పును వెలువరించింది. దీంతో హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభాకర్ రావు సవాలు చేస్తూ మే 9న సుప్రీం కోర్టులోపిటిషన్‌దాఖలు చేశారు. ఫోన్‌ట్యాంపింగ్ కేసులో తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలేనని, చికిత్స నిమిత్తమే తాను అమెరికా వెళ్లినట్లుగా ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే దేశానికి తిరిగి వస్తానని ఆయన ప్రభాకర్ రావు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. కేసులో తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయకూడదంటూ దర్యాప్తు బృందాన్నిఆదేశించింది.అదేవిధంగాఆయనకువీలైనంత త్వరగా పాస్‌పోర్టు ఇవ్వాలని ఆదేశించింది. ఆ పాస్‌పోర్టు అందిన 3 రోజుల్లోగా భారత్‌కు వచ్చి విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావును ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను ధర్మాసనం ఆగస్టు 5కు వాయిదా వేసింది.

# ముస్లిం ఓటు బ్యాంకు కోసమే మమతాబెనర్జీ ఆరాటం..

- ''సిందూర్'', ''వక్ఫ్ చట్టాన్ని''పై వ్యతిరేకత..
- ముస్లిం ఓటు బ్యాంకు కోసమే మమతా బెనర్జీ ప్రయత్నం..
- అందుకే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ చట్టంపై వ్యతిరేకత..
- బంగ్లాదేశీ చొరబాట్లను ప్రోత్సహిస్తున్న టీఎంసీ..
- మమతపై విరుచుకుపడిన అమిత్ షా..



హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి మమతా ''ఆపరేషన్ సిందూర్'', ''వక్ఫ్ చట్టాన్ని'' వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల, ముర్షిదాబాద్‌లో జరిగిన అల్లర్లు రాష్ట్ర స్పాన్సర్ చేసిందని అన్నారు. '' ముస్లిం ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి, మమతా దీదీ ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించారు. అలా చేయడం ద్వారా, ఆమె ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అవమానిస్తున్నారు. 2026 (అసెంబ్లీ ఎన్నికలు)లో, ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించినందుకు రాష్ట్ర మహిళలు మమతా బెనర్జీ, తృణమూల్ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పుతారు'' అని అమిత్ షా చెప్పారు. ఏప్రిల్ లో వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముర్షిదాబాద్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు జరిగాయి. ఈ అల్లర్లలో టీఎంసీ నాయకులు పాల్గొన్నారని, అల్లర్ల సమయంలో బీఎస్ఎఫ్‌ని మోహరించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కోరినప్పటికీ, హింసను కొనసాగించేందుకే టీఎంసీ ప్రభుత్వం దానికి అనుమతించలేదు అని అమిత్ షా ఆరోపించారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లకు టీఎంసీ సహాయపడుతుందని చెప్పారు.

''మమతా బెనర్జీ బంగ్లాదేశీయుల కోసం బెంగాల్ సరిహద్దులను తెరిచారు. ఆమె చొరబాట్లను ఎప్పటికీ ఆపలేరు, బిజెపి మాత్రమే దీన్ని చేయగలదు'' అని అన్నారు. బీఎస్ఎఫ్ చొరబాట్లను ఆపలేకపోతుందని ఇటీవల టీఎంసీ విమర్శించిన నేపథ్యంలో, మమతా బెనర్జీ సర్కార్ బీఎస్ఎఫ్‌కి అవసరమైన భూమి ఇవ్వడం లేదని అమిత్ షా అన్నారు. తమకు భూమి ఇస్తే చొరబాట్లను ఆపేస్తామని, కానీ మమతా బెనర్జీ దీనికి ఒప్పుకోదని, అధికారంలో ఉండేందుకు చొరబాట్లను కొనసాగించాలని చూస్తోందని ఆరోపించారు.

# ఆయిల్‌పామ్ రైతులకు మోదీ షాక్

మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వం ఆరు నెలల క్రితం సుంకాన్ని 5శాతం నుంచి 27.5 శాతానికి పెంచింది. తాజాగా, ఇప్పుడు 10 శాతం తగ్గించి ఆయిల్‌పామ్ రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**టన్నుకు రూ. 4 వేల కోత**

ఒక రకంగా చెప్పాలంటే ఈ నిర్ణయం పామాయిల్ రైతులకు చావుదెబ్బ లాంటిదే. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటున్న రైతులకు ఇది భారీ దెబ్బ అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సుంకాల తగ్గింపుతో పామాయిల్ గెలల ధర భారీగా పతనమయ్యే ప్రమాదం ఉందని ఉద్యానశాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పామాయిల్ ఫ్రెష్ ఫ్రూట్ బంచ్(ఎఫ్‌ఎఫ్‌బీ) ధర టన్నుకు రూ. 20,058గా ఉన్నది. ఇది రైతులకు ఒక రకంగా మంచి ధర. అయితే ఇప్పుడు దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 17.5 శాతానికి తగ్గించడంతో ఎఫ్‌ఎఫ్‌బీ గెల ధర రూ. 1617 వేలకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అంటే టన్నుకు రూ. 34 వేల కోత పడడం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది.

**ఓ వైపు ప్రోత్సాహం.. మరోవైపు పోటు**

ఆయిల్‌పామ్ రైతులపై కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓవైపు పామాయిల్ ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో 'మిషన్ ఆయిల్‌పామ్' పేరుతో ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నది. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నది. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చనే అవగాహనను రైతుల్లో కల్పిస్తున్నది. ఇందులో భాగంగానే 'మిషన్ ఆయిల్‌పామ్'లో భాగంగా రాష్ట్రంలో 2.43 లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ సాగు విస్తరించింది. ఈ పరిస్థితుల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది. క్రూడ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడంతో వినియోగదారులకు స్వల్ప ఊరట లభించనుంది. ఇందులో భాగంగానే పామాయిల్ లీటర్ ప్యాకెట్‌పై రూ. 8 వరకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్‌పై రూ. 10 వరకు ధర తగ్గే అవకాశం ఉన్నది.

**తగ్గింపుతో రైతులకు నష్టం : తుమ్మల**

ముడి పామాయిల్‌పై కేంద్ర ప్రభుత్వం సుంకం తగ్గించడాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తప్పుబట్టారు. కేంద్రం నిర్ణయం రైతులను తీవ్రంగా నష్టపరుస్తుందని చెప్పారు. సుంకాన్ని 40 శాతానికి పెంచాలని తాము డిమాండ్ చేస్తుంటే, కేంద్రం మాత్రం అందుకు విరుద్ధంగా సుంకాన్ని తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సీఎం రేవంత్‌కి ఒక కన్ను రాహుల్ గాంధీ మరో కన్ను నరేంద్ర మోడీ..

- రేవంత్ రెడ్డి కూడా రెండు కళ్ళ సిద్ధాంతం తో పని చేస్తున్నారు
- ఒక కన్ను రాహుల్ గాంధీ అయితే మరోకన్ను నరేంద్ర మోడీ
- అందుకే సీఎం ఎన్ని తప్పులు చేసినా ఇద్దరూ వెనుకేసుకొస్తున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు

హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్ లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. తమకు ఓట్లు వేసి గెలిపించిన జనాల పైనే రేవంత్ రెడ్డి తన ప్రతాపం చూపిస్తున్నారని.. హైడ్రా తో ఇళ్లను కూలగొట్టడం, రైతుల ధాన్యం కొనక పోవడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కూడా రెండు కళ్ళ సిద్ధాంతం తో పని చేస్తున్నారని.. ఒక కన్ను రాహుల్ గాంధీ అయితే మరోకన్ను నరేంద్ర మోడీ అని ఆరోపించారు.

అందుకే రేవంత్ రెడ్డి ఎన్ని తప్పులు చేసినా ఇద్దరూ వెనుకేసుకొస్తున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ చెప్పారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీలో కూర్చొని ఆ కుర్చీని, కాంగ్రెస్ పార్టీ క్రెడిబుల్టీని విధ్వంసం చేశారన్నారు. అమ్మడం, కొనడం సీమాంధ్ర నాయకుల దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేర్చుకున్నారని.. ఏఐసీసీ సైతం హస్త గతం చేసుకున్నారని విమర్శించారు.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నక్కల పాలైనట్టుగా రేవంత్ రెడ్డి అండ్ కంపెనీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పెద్దల దుర్మార్గానికి విధ్వంసం గురవుతుందన్నారు. ఐదుసార్లు అందగత్తెలను చూడటానికి టైం స్పెండ్ చేశారని ఆరోపించారు. రైతుల కళ్ళలో కన్నీళ్లు వస్తున్నాయని.. ఒక్క దాన్యం కేంద్రాన్ని కూడా పరామర్శించలేదని ఎద్దేవా చేశారు. అందాల పోటీలలో జరిగిన ఎంక్వయిరీ రిపోర్ట్ బహిర్గతం చేయాలని.. దొంగలెవరో, దొరలు ఎవరో బయటపడుతుందన్నారు.

# తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్..

- యూపీఎఫ్ నూతన కార్యవర్గం ప్రకటించిన ఎమ్మెల్సీ కవిత
- కన్వీనర్ గా బొల్లా శివశంకర్, అడ్వైజర్ గా రామచందర్ రావు
- జాగృతి కార్యాలయంలో యూపీఎఫ్ నాయకులతో సమావేశం

హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్ నిలిచింది. యూపీఎఫ్ నూతన కార్యవర్గంఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. కన్వీనర్ గా బొల్లా శివశంకర్, అడ్వైజర్ గా గట్టు రామచందర్ రావును నియమించారు. అనంతరం తెలంగాణ జాగృతి కార్యాలయంలో యూపీఎఫ్ నాయకులతో కవిత సమావేశం నిర్వహించారు. త్వరలోనే బీసీ బిల్లులు సాకారం అయ్యేందుకు కార్యచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

కాగా.. తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత వ్యవహారం సంచలనంగా మారింది. కవిత.. కేసీఆర్‌కు రాసిన లేఖతో వివాదం మొదలు కాగా.. తాజాగా చిట్ చాట్‌లో చేసిన వ్యాఖ్యలతో మరింత ముదిరింది. కవిత వ్యాఖ్యలపై తెలంగాణ రాజకీయాల్లో వాడీవేడీ చర్చ జరుగుతుంది. ఆమె పార్టీ మారుతుందంటూ జోరుగా ప్రచారం సాగుతున్న వేళ.. కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ కవిత.. నిన్న (శనివారం) కొత్త ఆఫీస్ ప్రారంభించారు. జాగృతి కార్యకలాపాలు నిర్వహించేందుకు గాను ఈ ఆఫీసును వినియోగించనున్నారు. ఆమె తన నివాసం పక్కనే కొత్త జాగృతి కార్యాలయాన్ని.. ఏర్పాటు చేశారు. అద్దె భవనంలో ఈ ఆఫీస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "కేసీఆర్, ఆచార్య జయశంకర్‌స్ఫూర్తితోజాగృతిసంస్థఏర్పడింది.ఈసంస్థను ప్రారంభించి 18ఏళ్లుఅయింది.ఇప్పటివరకుఅశోక్‌నగర్‌లో జాగృతికార్యాలయంఉండేది..ఇప్పుడుబంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తాం. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకుఎంతోతేడా ఉంది.సీఎంరేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలి.


# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు జపాన్ ప్రతినిధులు

- తెలంగాణ అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు
- హైదరాబాద్‌కు చేరుకున్న జపాన్ కితాక్యూషూ సిటీ మేయర్ ప్రతినిధి బృందం
- పర్యావరణ పరిరక్షణపై తెలంగాణ–జపాన్ మధ్య కీలక ఒప్పందం

హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాంపల్లి గన్ పార్క్ , సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వంటి ప్రాముఖ్యమైన ప్రాంతాల్లో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే ప్రధాన కార్యక్రమానికి జపాన్ ప్రతినిధి బృందం ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ నేతృత్వంలోని జపాన్ ప్రతినిధి బృందం ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకుంది. రేపు ఉదయం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పరేడ్ గ్రౌండ్స్ వేడుకల్లో వారు పాల్గొంటారు.

అంతేకాక, ఈ బృందం ఐటీసీ కాకతీయ హోటల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కితాక్యూషూ సిటీతో పరస్పర సహకార ఒప్పందంపై సంతకాలు చేయనుంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో భాగంగా కితాక్యూషూ నగరాన్ని సందర్శించారు. అప్పట్లో ఆహ్వానం అందుకున్న మేయర్ ఈ వేడుకల కోసం ప్రత్యేకంగా హాజరవుతున్నారు. గతంలో అధిక కాలుష్యంతో బాధపడిన కితాక్యూషూ నగరం ఇప్పుడు పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ నగరానికి సైతం పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణలో ఈ ఒప్పందం ద్వారా సహకారం లభించే అవకాశముంది.





# సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ.. ఈసారి మాత్రం..?

హైదరాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం) : సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సీఎంకి లేఖ రాశారు ‘గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారు. ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారు’ అని లేఖలో పేర్కొన్నారు.

‘ఆ సంస్థకు హైదరాబాద్ రెండు షోరూంలు మాత్రమే ఉన్నాయి.. ఆ షోరూంల నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారు.. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్నాటక షోరూంల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా టెండర్లు పిలిచేవారు.. ఇప్పుడు తొమ్మిది జోన్‌ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోంది’ అని వారి సమస్యల గురించి రాసుకొచ్చారు.

‘అధికారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ కూడిన వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదు.. గతంలో ఇందుకు వినియోగించిన వాహనాల్లో రెండు నుంచి మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించేవారు. అధికారులు ఒక సంస్థకు, రెండు కాంట్రాక్టు ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చడంతో ఒక్కో ఏడాదికి రూ.5.85 కోట్ల అదనపు భారం పడుతుంది. ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి.. గతంలో మాదిరిగా వార్డుల వారీగా టెండర్లు పిలిస్తే 150 మంది స్థానిక కాంట్రాక్టర్లకు ఉపాధి లభిస్తుంది.. మున్సిపల్ శాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన శాఖలో జరుగుతోన్న అక్రమాలపై దృష్టి సారించి వెంటనే చర్యలు చేపట్టాలి’ అని కవిత లేఖలో పేర్కొన్నారు.





# తెరవే ప్రజల పక్షాన నిలబడుతోంది : జయదీర్ తిరుమలరావు







- రాజ్యం మానవ హననాకి పాల్పడుతోంది : విమలక్క
- కామారెడ్డిలో తెరవే రెండవ జిల్లా మహాసభలు విజయవంతం

కామారెడ్డి ప్రతినిధి, జూన్ 01 (ప్రజాక్షేత్రం): తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభలను కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా తెరవే అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఆద్యకళ వ్యవస్థాపకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించారు. తెరవే రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష,సాహిత్యం, సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే నిరంతరం కృషి చేస్తున్నదని అందులో భాగంగానే ఆచార్య జయదీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆద్యకళ ను స్థాపించడం జరిగిందని తెలిపారు. గత ఐదు దశాబ్దాలుగా తిరుమల రావు అలుపెరుగకుండా ఆదివాసీ, గిరిజన, జానపద కళాఖండాలు, పనిముట్లు, సంగీత వాద్య పరికరాలను సేకరించి భావితరాలకు వారసత్వంగా అందించేందుకు జీవితకాలం శ్రమించారని తెలిపారు. అలాంటి ఆద్యకళకు శాశ్వతంగా మ్యూజియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే కొంతమంది విద్యార్థులను ఎగదోసి ఆద్యకల ను వ్యతిరేకిస్తున్నారని, దీనిని తేరవే తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం, ప్రజాస్వామ్యవాదులు, కవులు, రచయితలు స్పందించి ఆద్యకళ ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ తేరవే ఉద్యమ కాలం నుండి ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని, మారుతున్న సామాజిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకుంటూ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచాలని సూచించారు. తేరవే నిబద్ధతతో పని చేస్తున్నందునే గతంలో తేరవేను నిషేధించాలని ప్రయత్నించారని తెరవే ఏనాడు వెనుకంజవేయ లేదని తెలిపారు. మారుతున్న దేశకాల పరిస్థితుల్లో కవులు,రచయితలు మౌనంగా ఉండడం ప్రమాదకరమని మరింత నిబద్ధతతో కవులు కలాలతో చైతన్య పరుస్తూ ముందుకు నడిపించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. తెరవే తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే తెలంగాణ అస్తిత్వ, భాషా, సంస్కృతుల పరిరక్షణకు పూనుకోవాలని సూచించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపకురాలు విమలక్క మాట్లాడుతూ సరిహద్దుల ఆవల శత్రువులతో శాంతి చర్చలు జరుపుతున్న పాలకులు దేశంలో తమ బిడ్డలతో చర్చలు జరపడానికి మాత్రం విముఖంగా ఉన్నారని తన బిడ్డలను తానే చంపుకునే స్థితికి దిగజారిందని దేశ సహజ వనరుల్ని, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయటానికే ఆదివాసుల హక్కులను కాలరాస్తూ, మానవ హననానికి పూనుకున్నదని తెలిపింది. కవులు, రచయితల పాలకుల గుట్టును బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెరవే వివిధ జిల్లాల నుండి వచ్చిన రచయితలు మరియు గాజోజు నాగభూషణం, భూర్ల వెంకటేశ్వర్లు, ఉదారి నారాయణ, జి లచ్చయ్య, యాదగిరి ఆడేపు లక్ష్మణ్, ప్రేమ్ లాల్, నారాయణ గౌడ్,సి వి కుమార్, తోకల రాజేశం, నర్సింహారెడ్డి, మోహన్, లింగం, రామచంద్రం, విజయశ్రీ, మోహన్ రాజ్, రామచంద్రం లు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల కు న్యాయం చేయాలని మ్యానిఫెస్టోలో పెట్టించినోళ్ళం హక్కులను సాధించుకోలేమా

**సంగిశెట్టి క్రిస్టఫర్**

**వలిగొండ,జూన్ 01(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని మ్యానిఫెస్టోలో పెట్టించిన టి యు జేఏసీ నాయకులు తుమ్మల ప్రపోల రామ్ రెడ్డి సుల్తాన్ యాదగిరిల నాయకత్వంలో, ఉద్యమకారుల సంక్షేమం ఆత్మ గౌరవం కోసం సంక్షేమ బోర్డు సాధించేవరకు పోరాటాలు చేస్తామని,ఉద్యమకారుల ఏకైక లక్ష్యం ఉద్యమకారుల సంక్షేమ బోర్డే అని రాష్ట్ర టి యు జెఏసి.ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులు ఉద్యమకారుల హక్కుల కోసం ఆత్మగౌరం సంక్షేమం కోసం కొట్లాడ లేమాఅని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తున్నదనే నమ్మకం విశ్వాసం ఉన్నదని అందుకే గత ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఉద్యమకారులదేనని ఆయన అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, కోశాధికారి చంద్రశేఖర్ ప్రసాద్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి లక్ష్మి,అక్క అంజలి ధనలక్ష్మి, బాకారం లావణ్య,సుజ్జి అరుణ,సుచరిత,అనురాధ సాయిలు తదితరులు పాల్గొన్నారు.




# పర్మిషన్లు నిల్.. స్కూలు ఫుల్..

- ప్రైవేటు పాఠశాలలో అడ్డగోలు ఫీజులకు అడ్డు ఎవరు?
- అక్షరాల లక్షల్లో ఫీజులు.
- నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు,
- స్కూల్ యూనిఫామ్ అధిక రేట్లతో అమ్మకాలు.
- మౌనంగా ఉన్న సంబంధిత విద్య అధికారులు.

కొండాపూర్ జూన్ 01(ప్రజాక్షేత్రం): ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసే దిశగా వైపు వెళుతుంటే మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ రంగురంగుల ప్రచార కరపత్రాలు డిజైన్లు చేసి ప్రభుత్వ పాఠశాలకు ప్రైవేటు స్కూల్ యజమానులు దూరం చేసే విధంగా ప్రచారం చేస్తున్నారు. ట్రాఫిక్ అనుమతులు ఉన్నాయా లేవా? డ్రైవింగ్ లైసెన్స్ లేకున్న స్కూల్ బస్సు కు మాత్రం డ్రైవరే. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి ప్రైవేట్ పాఠశాలను గతంలో ప్రారంభించారు. ప్రజల ఆర్థిక సమానతలను గమనంలో పెట్టుకోకుండా మండలంలోని మల్కాపూర్ శివారులో గల అక్షర స్కూల్ వర్షాలకు క్రీడా ప్రాంగణం లేకుండా పాఠశాల కొనసాగిస్తున్నారు. వర్షాల పక్కన ఉన్న కొద్ది స్థలంలో ఆడుకోవడానికి ఏర్పాటుచేసిన స్థలంలో నెట్ లో ఏర్పాటు చేసి ప్రైవేట్ క్రికెట్ కోచర్లను సహాయంతో సాయంత్రం కు సంబంధం లేకుండా విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేస్తున్నారు. క్రీడల పై వ్యాపారం ఇంతవరకు సమన్యాయం.. భారత రాజ్యాంగం ప్రకారం విద్య, వైద్యాన్ని వ్యాపారం చేయడం నేరం ఇవన్నీ పక్కనపెట్టి అడ్డు, అదుపు లేకుండా ప్రైవేటు పాఠశాల యజమానులు డబ్బులు వసూలు చేస్తున్నారు. అలాగే ప్లే స్కూల్ పేరిట ప్రచారం చేసుకుంటూ.. తమకు నచ్చిన ఇష్టానుసారంగా గ్రామాలలో కెళ్ళి ప్రచారం చేస్తున్నారు. కానీ ఆ పాఠశాలలో ఎటువంటి వసతులు లేకపోవడం గమనార్హం నిర్మణం పూర్తికాని బిల్డింగ్ లకు పాఠశాల పేరు ఏర్పాటుచేసి ప్రచారం చేస్తున్నారు. లేఅవుట్ లేకుండానే పాఠశాల పేరు బోర్డుగా పెట్టి పాఠశాల పేరుతో వ్యాపారం చూస్తున్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు అగ్రికల్చర్ భూముల్లో కనీసం నాన్ అగ్రికల్ చేసుకోకుండా టాయిలెట్, బాత్రూం కనీస సౌకర్యాలు లేకున్నా ఫీజులు మాత్రం వదలకుండా ఉక్కు పిండి తల్లిదండ్రుల వద్ద వసూళ్లకు వడిగడుతున్నారు. ఈ అక్రమ పుస్తకాలు దుస్తులు అమ్మకాలు అనుమతులు లేకుండా పెళ్లి పేరంటాలకు వాహనాలు నడుపుతున్న వారిపై విద్యార్థులకు కనీస సదుపాయాలు లేకుండా విద్యా పేరిట వ్యాపారంచేస్తున్న, విద్యా బోధిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై జిల్లా అధికారాలతో పాటు మండల విద్య అధికారులు తగు చర్యలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




# రేషన్ దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**ఇకపై రేషన్ డిపోల ద్వారానే నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే సత్యప్రభ**

**ప్రత్తిపాడు, జూన్ 01(ప్రజాక్షేత్రం):** కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గంలో సిరిపురం, ధర్మవరం తదితర గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని, ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్ధతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు. ఎండియూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు. దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబి, యాళ్ల జగదీష్, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు, తహసీల్దార్ కుశరాజు, యంయస్ఓ రవి, కూటమి నాయకులు పెంటకోట మోహన్, ధనేకుల భద్రం, వనుం మంగ, వెలుగూరి హరే రామ్, అచ్చే వీరబాబు, బచ్చల నాగ శివ, బుద్ధ సూర్య ప్రకాష్, బుద్ధ ఈశ్వరరావు, చిక్కాల లక్ష్మణరావు, పసల సూరిబాబు, పలివెల శ్రీనివాస్, జిగటాపు సూరిబాబు, నూకతాటి ఈశ్వరుడు, రేషన్ షాప్ డీలర్లు, రెవెన్యూ సిబ్బంది, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆలూర్ మండల కేంద్రంలో గ్రంథాలయ స్థాపనకు హామీ ఇచ్చిన వినయ్ రెడ్డి

**నిజామాబాద్,జూన్ 01(ప్రజాక్షేత్రం):** ఆలూర్ మండల కేంద్రంలోని గ్రామ యువత అభ్యర్థన మేరకు గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వినయ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో గ్రామ యువకులు వినయ్ కుమార్ రెడ్డికి ఫోన్లో తమ గ్రామంలో గ్రంథాలయం అవసరాన్ని వివరించారు.ఈ విషయం పై స్పందించిన ఆయన, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డితో మాట్లాడి,గ్రామంలో త్వరలోనే గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే,ఈ ప్రక్రియకు ప్రభుత్వం తరఫున సహకారం అవసరమైతే రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి దృష్టికి తీసుకుపోయి అవసరమైన అనుమతులు,నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ యువత తరఫున వినయ్ కుమార్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ముక్కెర విజయ్,ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, నడిశరం మల్లయ్య, సంజీవ్,గంధం చిరంజీవి,నవనీత్,వి.డి.సి. అధ్యక్షుడు బార్ల ముత్యం గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలూర్ లో ప్రెస్ క్లబ్ నూతన ఉపాధ్యక్షుడికి సన్మానం

నిజామాబాద్,జూన్ 01(ప్రజాక్షేత్రం): ఆలూర్ మండల కేంద్రంలో నవనాథ ప్రెస్ క్లబ్ నూతన ఉపాధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన గంధం చిరంజీవిని యువజన నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ “ప్రెస్ క్లబ్‌లో వైస్ ప్రెసిడెంట్" పదవికి గంధం చిరంజీవి ఎలక్షన్ ఓట్ల ద్వారా ఎంపిక కావడం గర్వకారణం.ఆయన మరింత ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు. అలాగే తోటి జర్నలిస్టులు శాలువాతో సత్కరించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముక్కెర విజయ్, మూలకిడి శ్రీనివాస్ రెడ్డి, నడిశరం మల్లయ్య, సంజీవ్,నితీష్,యోగి, వెంకటేష్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.





# శ్రీ శ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్,జూన్ 01 (ప్రజాక్షేత్రం): ఈరోజు 130 సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ కట్ట దిగువన నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీశ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన హితాయ,బహుజన సుఖాయ అనే సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త శ్రీశ్రీశ్రీ మహాత్మ గారి బసవేశ్వరుడని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి,ఫిషరీస్ కోఆపరేటివ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మన్నె రాజు,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్,రుద్ర అశోక్,శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్,సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు,దుర్గారావు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు,బలరాం రెడ్డి, శ్రీనివాస్ రాజు,ఇస్మాయిల్, దుబాయ్ శ్రీను,ఆ సంఘం గౌరవాధ్యక్షులు శెట్టి ప్రకాష్, కోలుకుండ బస్వరాజ్,ఎస్. వీరశెట్టి,అధ్యక్షులు నాగరాజు గౌడ,కోశాధికారి అమరనాథ్, కార్యదర్శి రుద్ర కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.బసవ రాజు,సభ్యులు శరణ్,అవుటి రమేష్,సోమ శేఖర్ గౌడ్,ప్రభు లింగం,బస్వరాజు,శంకర్, ఎం.మల్లేశం,కుల భాందవులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి రైతు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలి.

- **భూ సమస్యల పరిష్కారంలోకొండాపూర్ ఆదర్శంగా నిలవాలి.**
- **ఆర్డీవో రవీందర్ రెడ్డి.**

కొండాపూర్,జూన్ 01 (ప్రజాక్షేత్రం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతులకు మేలు చేసే విధంగా రూపొందించి ఏప్రిల్ 14 డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అమల్లోకి తీసుకువచ్చింది.పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి అందులో కొండాపూర్ మండలం ఎంపిక చేసి భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయిలో సభలు నిర్వహించి నేరుగా దరఖాస్తులు స్వీకరించి నెల రోజుల లోపల సమస్యను పరిష్కరించే విధంగా కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి మే 5న మండలంలోని తొగర్ పల్లి గ్రామం లో ప్రారంభించారు. మండల రెవెన్యూ పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వేలు చేసి ఉత్తర్వుల పత్రాలు అందజేస్తామని ఆర్డిఓ రవీందర్ రెడ్డి ఆదివారం కొండాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో తెలిపారు. జూన్ 2న పైలెట్ ప్రాజెక్టు కింద భూ సమస్యలన్నీ పరిష్కరించి రైతులకు అందజేస్తామన్నారు. కొండాపూర్ మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద భూ సమస్యలను పరిష్కరించి రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలవాలని తెలిపారు.భూ సమస్యలు లేని మండలం గా కొండాపూర్ ను తీర్చిదిద్ది రైతు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలన్నారు.మొత్తం మండలంలో 1718 దరఖాస్తులు రాగా 800 దరఖాస్తులను ఆదివారం వరకు పరిష్కరించడం జరిగిందని మిగిలిన అన్ని సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. నెల రోజులపాటు 12 మంది ఉప తాసిల్దారు ఆర్.ఐలు సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది పనిచేసే భూ సమస్యలను పరిష్కరించాలన్నారు.తొగర్ పల్లి. అలియాబాద్. భూములు కోల్పోయిన వారికి 92 ఇలా పట్టాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జూన్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టం అమలు చేయడం



జరుగుతుందన్నారు.పైలెట్ ప్రాజెక్టు కింద నెలరోజుల పాటు పనిచేసిన అధికారులకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్,ఉప తహసిల్దార్ మల్లేశం,ఆర్ ఐ లు రాజు, రామ్ చందర్,ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి,రెవెన్యూ సిబ్బంది రమేష్, ఆంజనేయులు,సరిత, షమ.తన్విర్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి కి సన్మానం

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య.**

హైదరబాద్,జూన్ 01(ప్రజాక్షేత్రం):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవిని ఏఐసిసి ప్రకటన చేసిన అనంతరం హైదరాబాద్ నగరంలోని గాంధీ భవనంలో ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య నడిగడ్డ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,తాలుకా,పట్టణ, ఆయా మండల గ్రామాల నాయకులు పాల్గొన్నారు.








# గోసంగి విద్యార్థులకు ప్రతిభా పురస్కారల అందజేత

**ఎస్సి ఉపకులాలకు రాజీవ్ యువవికాసం పథకంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి**

నిజామాబాద్,జూన్ 01(ప్రజాక్షేత్రం):గోసంగి, బేడబుడగజంగం కులాలకు ప్రాధాన్యత కల్పించేలా బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డిలు చొరవ చూపాలని గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ విజ్ఞప్తి చేశారు.నిజామాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా టి.ఎన్.జి.వో భవన్ లో గోసంగి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోసంగి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేత కార్యక్రమానికి హాజరైన గోసంగి సంఘం రాష్ట్రఅధ్యక్షులు గంధం రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకంలో దళితకులంలోనే అత్యంత వెనుకబడ్డ గోసంగి, బేడబుడగజంగం కులస్తులకు ఈ పథకం ద్వారా జీవనోపాధి పొందేలా చూడాలని, ప్రభుత్వ ఫలాలు అందని ద్రాక్షగా మిగిలిన ఈ జాతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గోసంగి, బేడబుడగజంగం కులానికి చెందిన ఎస్ ఎస్ సి పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ సరిత హాజరై విద్యతోనే బడుగుబలహీన వర్గజాతుల అభివృద్ధి సాధ్యమని గోసంగి కులస్తులు విద్యకు నోచుకోని పరిస్థితుల్లో ఉన్నారని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రేరణగా తీసుకుని చదవాలని, చదువు ఒక్కటే మనిషి జీవితం మారుస్తుందని అన్నారు. అనంతరం గోసంగి విద్యార్థులను శాలువ మేమేంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా ఎస్సి 57ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు నిరగొండ బుచ్చన్న, ఎక్స్ ఎంఈఓ బి.సాయిలు, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్దిరాజు, రాసరి పెంటన్న, గోసంగి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈర్నాల లక్ష్మణ్, కొండపల్లి గంగయ్య పాల్గొన్నారు. గోసంగిసంఘం నాయకులు సాదుల వీరేశంతో పాటు 150మంది గోసంగి,బేడ బుడగజంగం కులాలకు చెందిన ఎస్ ఎస్ సి పాస్ అయిన విద్యార్థినీ,విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఆమ్యామ్యాలు ఇస్తే చాలు.... అనుమతి అక్కర్లేదు!






- **అపురూప కాలనీలో అక్రమ షెడ్ ల నిర్మాణం**
- **ప్రజావాణి పిర్యాదులపై చర్యలు శూన్యం**
- **అధికారుల పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు**
- **ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**

కుత్బుల్లాపూర్,జూన్ 01 (ప్రజాక్షేత్రం): అక్రమాలకు పాల్పడే కొందరు అవినీతి అధికారులు,సిబ్బందిపై ఇటీవల ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నా కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి జాడ్యానికి అడ్డుకట్ట వేయడం ఎవరి తరం కావడం లేదు. అవినీతికి అలవాటు పడ్డ కొందరు మున్సిపల్ అధికారులు,సిబ్బంది ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ తిలాపాపం తలా పిడికెడు అన్నచందంగా అందినకాడికి దండుకుంటున్నారు.తద్వారా ప్రభుత్వ లక్ష్యం నీరుగారటమే కాకుండా అధికారుల పనితీరు తో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అపవాదు తీసుకొచ్చేలా వుంది.కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు ఓ వైపు అక్రమ నిర్మాణాలకు అండగా వుంటూ మరో వైపు ప్రభుత్వం ఇచ్చే జీతభత్యాలు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు.ప్రధానంగా సుభాష్ నగర్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు,సిబ్బంది చూసి చూడనట్టగా వదిలేస్తున్నారు.సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని అపురూప కాలనీ లో కొందరు నిర్మాణదారులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిరాటంకంగా భారీ షెడ్ ల నిర్మాణం చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు.ఈ అక్రమ షెడ్ ల నిర్మాణాలకు గాను కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు,ఈ ప్రాంతంలో పని చేసే సిబ్బందికి పెద్ద మొత్తం లో ముడుపులు అందాయని,అందుకే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారని ఇప్పటికైనా అక్రమంగా నిర్మించే ఇటువంటి భారీ షెడ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 96 వ వార్డు లో రేషన్ దుకాణాలను ప్రారంభించిన నగర మేయర్

**వృద్ధులకు,దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్.**

విశాఖపట్నం,జూన్ 01(ప్రజాక్షేత్రం):ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జూన్ 01వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా చౌక దుకాణాల ద్వారా రేషన్ లను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఆదివారం ఆయన పెందుర్తి పరిధిలోని 96 వ వార్డులో 100వ రేషన్ డిపో ను ప్రారంభించి ఆ పరిధిలో నివసిస్తున్న సంతోషమ్మ అనే 65 సంవత్సరాల వృద్ధురాలకు తన ఇంటి వద్దకే వెళ్లి 25 కేజీల రేషన్ బియ్యాన్ని, చక్కెరను అందించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రతి ఇంటికి రేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటికీ రేషన్ తరలించే వాహనాలను ఊరి చివర ఆపి రేషన్ పంపిణీ చేసే వారని,వాహనం ద్వారా వెళ్లే బియ్యం కొద్ది మందికి మాత్రమే అందేవని,తర్వాత ఆ వాహనం ఆ ప్రాంతానికి వచ్చేది కాదని ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడే వారని తెలిపారు.వాహన దారులే అధిక ధరలకు బియ్యాన్ని అక్రమంగా అమ్మేసేవారని అన్నారు.రేషన్ తరలించే వాహనాలకు అధిక సొమ్ము హెచ్చించాల్సి వస్తున్నందున ఆ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దుచేసి మరలా రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసేందుకు నేడు శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ దుకాణాలలో ప్రతీ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రతిరోజు చౌక డిపోల ద్వారా రేషన్ సరుకులను ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ వ్యవస్థ వలన ప్రజలు ఏ సమయములోనైనా తమ రేషన్ బియ్యాన్ని తీసుకువచ్చేందుకు వీలుంటుంది అన్నారు.పక్కనే ఉన్న మరో చౌక డిపోను సందర్శించి అక్కడ రేషన్ బియ్యం పంపిణీ చేయు విధానాన్ని,తూనికలను పరిశీలించారు. కొంత సమయం టెక్నికల్ ప్రాబ్లం వలన సర్వర్ ఆగిపోయిందని వెంటనే జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు ఫోన్ చేసి తెలియపరచగా ఆ సమస్యను గంట వ్యవధిలో పరిష్కరించడం అయిందని తెలిపారు. వృద్ధులు,దివ్యాంగులకు ప్రతినెల 5వ తేదీ లోపల ఇంటి వద్దకే రేషన్ బియ్యాన్ని అందించడం జరుగుతుందని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ మురళి,ఆర్ఐ కోటేశ్వరరావు, డీలర్ సత్యనారాయణ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ఉపకారవేతనాలు పంపిణీ

- **విద్య,వైద్యం సదుపాయాలు బాధ్యత ప్రభుత్వందే**
- **జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల**

అక్కయ్యపాలెం కూడలి,జూన్ 01(ప్రజాక్షేత్రం):జర్నలిస్టుల పిల్లల్లో అత్యంత ప్రతిభావంతులున్నారని వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే తన పరిది మేరకు ఏటా ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ ఎ జె)గంట్ల శ్రీనుబాబు అన్నారు.ఆదివారం ఉదయం అక్కయ్యపాలెం జంక్షన్ లో ఉన్న ఒక ప్రయివేటు కార్యాలయంలో జర్నలిస్టుల పిల్లలకు సంబంధించి సుమారు 20 మందికి ఉపకార వేతనాలను అందజేశారు.ఎల్ కెజి నుంచి ఇంటర్ వరకు ఒక కేటగిరి కింద,అంతకు పైన ఉన్నత విద్యాభ్యాసం సాగించిన వారికి మరో కేటగిరి కింద ఈ ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కండువాతో సత్కరించి వారికి ప్రశంసా పత్రం,నగదు ప్రోత్సాహం అందజేసినట్లు తెలియజేశారు.ఈ ఏడాది ఇప్పటికే చాలా మందికి ఉపకార వేతనాలు,ప్రతిభకు ప్రోత్సాహం కింద అవార్డులను అందజేయడం జరిగిందన్నారు.తాజాగా మరో 20 మందికి వీటిని పంపిణీ చేశామన్నారు.ప్రతీ ఏటా కొంత మంది విద్యార్థులను ప్రోత్సహించాలన్నదే తన సంకల్పమన్నారు.నిరంతరం సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులకు విద్య,వైద్యం సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తే చాలా వరకు ఉపయోగకరంగా ఉంటుందని శ్రీనుబాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గంట్ల శ్రీనుబాబు అభినందించారు.








# మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**బాత్క శేఖర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు**

నారాయణపురం,న్యూస్ జూన్ 01(ప్రజాక్షేత్రం):అలుపుఎరుగని పోరాట యోధుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు శాసన సభ్యులు జన్మదిన సందర్భంగా కేకు మరియు పండ్లు ను పంపిణీ చేశారు.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్ అనంతరం మాట్లాడుతూ పదవుల కోసం కాదు ప్రజల కోసమే అనుకోని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పదవి త్యాగం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య పరుస్తూ పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే అంతవరకు ఉద్యమం కొనసాగించిన చరిత్ర కేవలం రాజ్ గోపాల్ రెడ్డికి దక్కింది. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు పనిచేస్తున్న మొట్టమొదటి వ్యక్తి రాజ్ గోపాల్ రెడ్డి వారి అమ్మ యొక్క ట్రస్ట్ పేరు మీద అనేకమంది పేదలకు సహాయం చేసిన వ్యక్తి.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుర్వి చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ గుండు రాజు,ఐ ఎన్ టి యు సి మండల ఉపాధ్యక్షులు గుండు రాజు,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,సిపిఐ నాయకులు సుర్వి,నరసింహ గ్రామ పెద్దలు జంగయ్య,రాజు,శంకరయ్య జంగయ్య,సత్తయ్య వెంకటయ్య,జంగయ్య గాలయ్య,ఉపేందర్,నరసింహ అభిరామ్,ఉపేందర్,ఇస్తారి సోమయ్య,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా సన్మానించిన చిలకరాజు రాజు,వెనుముల శంకర్ రెడ్డి

నారాయణపురం,జూన్ 01(ప్రజాక్షేత్రం):మునుగోడు ముద్దుబిడ్డ అలుపెరుగని పోరాట యోధుడు పేదల పెన్నిధి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా సర్వేల్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిలకరాజు రాజు,వెనుముల శంకర్ రెడ్డి నేతృత్వంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఘనంగా పూలతో శాలువలతో సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంత్రివర్గంలో స్థానాన్ని కల్పించి మునుగోడు నియోజకవర్గ ప్రజల కలలను మరియు అభివృద్ధిని పరిచే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లోని సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ వాటిని గుర్తించి తక్షణమే మంత్రివర్గంలో స్థానం కల్పించి న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సుక్క స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోల్లమల్ల సత్యనారాయణ, గుండె రాజేష్,సుర్వి గోపీనాథ్, ఎస్.కె ఎజాస్,యల్లంకి సాయి,బోయ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మా స్థలం మాకిప్పించండి!

**బాధితురాలు బోని కాంతమ్మ**

ఆరిలోవ,జూన్ 01(ప్రజాక్షేత్రం):తమ స్థలాన్నీ ఆక్రమించిన తాలాడి సోములమ్మ నుండి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితురాలు బోను కాంతమ్మ కోరారు. ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహా విశాఖ నగరపాలక సంస్థ లో గల 9 వ వార్డు పెద గదిలి లోని డోర్ నంబర్ 1821 మా తండ్రి గారైన బుడిమూరి సోములు నివాసం ఉండేవారమన్నారు. ఆయన గతంలో డాక్ యార్డ్ లో ఉద్యోగం నిర్వహించేవారనీ మరణానంతరం ఆ స్థలంలో అమ్మ నివాసం ఉండేది అన్నారు.ఆమెకు అన్ని విధాల తోడుగా ఉంటూ తన చిన్న చెల్లి తాలాడి సోములమ్మ ఆసరా కోసం ఇచ్చిన ఇళ్లలోనే తిష్ట వేసి స్థానిక రాజకీయ నాయకులతో చేతులు కలిపి మొత్తం స్థలం ఆక్రమించాలని చూస్తుందన్నారు.నాన్నకు నలుగురు ఆడ సంతానం కలదు.ఆ సంతానంలో మూడో వారైనా బోని శాంతమ్మ అను నేను విజయనగరం జిల్లా కొత్తవలస లో నివాసం ఉంటున్నాను.ఈ స్థలంపై తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఈ స్థలము నాదే



అంటూ స్థలంలో కట్టడాలు చేశారు.దీనిపై గతంలో ఆరిలోవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాము.స్థానికల నాయకుల మధ్య ఆ స్థలాన్ని నాలుగు విభాగాలుగా విభజించి ఒక్కొక్కరికి 50 గజాలు చొప్పున ఇస్తామని చెప్పే అన్నారు.ఇప్పుడు ఆ స్థలంలో మాకు తెలియకుండా డెవలప్మెంట్ నిమిత్తము బిల్డర్ కు వచ్చినట్లు మాకు తెలిసిందన్నారు.దీనిపై సమగ్ర విచారణ చేపట్టి మాకు తగిన విధంగా న్యాయం చేయాలని మీడియా ముఖంగా మీకు తెలియజేస్తున్నాము.

# రాజకీయ,వామపక్ష,పార్టీలతో పౌర మనవ హక్కుల ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం

**పాల్గొన్న అలంపూర్ మాజీ శాసనసభ్యులు,ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్**

**బాగ్ లింగంపల్లి,జూన్ 01(ప్రజాక్షేత్రం):** కగార్ ఆపరేషన్ను నిలిపివేయాలని, శాంతి చర్చలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ వారు రాజకీయ,వామపక్ష,పార్టీలతో పౌర మనవ హక్కుల ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ శాసనసభ్యులు,ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం పాకిస్థాన్ తో యుద్ధం చేస్తుంటే ట్రంప్ ఒక్క మాట చెప్పగానే మోదీ ఆపివేశారు.మరి ఈ ఆపరేషన్ కగార్ పేరుతో ఈ దేశపు ప్రజల పైన ఈ దేశం పౌరులు అయిన వారిపైన హింస మరణ కాండ జరుగుతూ ఉంటే ఆపడానికి ఏ ట్రంప్ రావాలి అని ఎద్దేవా చేశారు. బీజేపీ నీచబుద్ధి చెప్పడానికి పెద్దగా ఉదాహరణలు అక్కర్లేదు ఎందుకు అంటే చనిపోయిన మావోయిస్టుల అస్థికలు కూడా వారి కుటుంబ సభ్యులకు అందచేయకుండా అత్యంత క్రూరంగా పాశవికంగా ప్రవర్తిస్తున్న సన్నివేశం ప్రజల హృదయాలను కలిచి వేసింది అన్నారు. అనంతరం డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఇంచార్జీ గా వ్యవహరిస్తున్న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోనీ బస్తర్ ప్రాంతం అంతా కూడా భయాందోనకర వాతావరం ఉంది అని,అక్కడి ప్రజలు కనీస నిత్య కృత్యాలు చేసుకునేదానికి కూడా చాలా ఇబ్బంది పడే విధంగా ఉంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అహింసా వాదం,సత్యం గాంధీ మార్గం అని ఆయన అన్నారు.శాంతి చర్చలు చేపట్టి ఆపరేషన్ కగార్ ను ఆపడం లో బీజేపీ నీచపు రాజకీయాలను ఎండకట్టడం




కోసం కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు మావోయిస్టు పార్టీలకు ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ప్రొఫెసర్ కోదండరాం గారు,మావోయిస్టు పార్టీ నాయకులు జాన్ వెస్లీ,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీగా పెరిగిన రేషన్ కార్డులు..

# మీకూ కొత్త రేషన్ కార్డు వచ్చిందా?

హైదరాబాద్ ప్రజాక్షేత్రం జూన్ 01

జూన్ నెలలో మూడు నెలలకు సంబంధించిన 18 కిలోల సన్న బియ్యం (ఒక్కో లబ్ధిదారుడికి) ఒకేసారి ఇవ్వనున్నారు. తెలంగాణలో రేషన్ కార్డుల లబ్ధిదారుల సంఖ్య 3.10 కోట్లకు పెరిగింది. గతంలో 2.83 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులు ఉండేవారు. అంటే ఇప్పుడు 27 లక్షల మందికి పైగా కొత్తగా అర్హత పొందారు. అలాగే, మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 91.83 లక్షలకు పెరిగింది. అంటే 2 లక్షల కొత్త కార్డులు జారీ అయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న దాదాపు 20 లక్షల అప్లికేషన్లను వెరిఫికేషన్ చేయగా, 18 లక్షల మందికి అర్హత లభించింది. జూన్ నెలలో మూడు నెలలకు సంబంధించిన 18 కిలోల సన్న బియ్యం (ఒక్కో లబ్ధిదారుడికి) ఒకేసారి ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 17 నుంచి మీ సేవ ద్వారా వచ్చిన అప్లికేషన్లు, గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులపై కార్యాచరణ చేపట్టారు. కొత్తగా జారీ చేసిన 2 లక్షల కార్డుల కింద 9 లక్షల కొత్త లబ్ధిదారులకు రేషన్ లబ్ధి చేకూరుతుంది. లబ్ధిదారుల సంఖ్య పెరగడం ద్వారా అధిక మంది ప్రజలకు ప్రభుత్వ సాయం అందుతోంది. పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయడం ద్వారా లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతోంది. మిగతా దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ ఇంకా



కొనసాగుతోంది. కొత్తగా దరఖాస్తులు చేసుకునే వారికి సంబంధించిన వెరిఫికేషన్‌ను కూడా నిర్వహిస్తామని, రేషన్ అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

## నేడు ఆత్మకూరు మండల కేంద్రం లో బి.ఆర్.ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**ఆత్మకూరు,జూన్ 01 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉదయం 10:00 గం॥ లకు అంబేద్కర్ చౌరస్తా దగ్గర భారత రాష్ట్ర సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉండును.కావున ఈ కార్యక్రమంలో బి.ఆర్.యెస్ పార్టీ మండల,మున్సిపల్ నాయకులు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ పార్టీ కార్యకర్తలకు పార్టీ



నాయకులకు తెలిపారు.

# నేటి నుండి స్లాట్ బుకింగ్:మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 01(ప్రజాక్షేత్రం):

తెలంగాణ రాష్ట్రంలో సోమవారం జూన్ 2 న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఇప్పటికే 47 చోట్ల స్లాట్ బుకింగ్ సేవలు అమలవుతుండగా మిగిలిన 97 చోట్ల ప్రారంభిస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఈ విధానం మంచి ఫలితా లను ఇస్తోందని, స్లాట్'' తో రిజిస్ట్రేషన్లు పెరిగాయని మంత్రి తెలిపారు.అలాగే రిజిస్ట్రేషన్ సేవల్లో( ఏఐ) సేవలను ఉపయోగించు కొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతు న్నామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. భూమి రిజిస్ట్రేషన్ చేసుకునే వారి సందేహాలు తీర్చడానికి వాట్సాప్ నెంబర్ ను(82476 23578) అందుబాటులోకి తెచ్చామన్నారు.ఆస్తి రిజిస్ట్రేషన్ సేవలను ఆధు నీకరించడానికి,క్రమబద్ధీ కరించడానికి ఒక ముఖ్య మైన చర్యగా తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుండి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ వ్యవస్థను ప్రారంభిస్తుందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ఇప్పుడు మిగిలిన 97 కార్యాలయాలకు విస్తరించనున్నారు.రాష్ట్రంలోని 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ వ్యవస్థను అమల్లోకి తెస్తారు. స్లాట్ బుకింగ్ విధానంతోసమర్థవంతమైన,పారదర్శకమైన, అవినీతిరహిత రిజిస్ట్రేషన్ సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో జరిగిన సమీ క్షా సమావేశంలో పురోగతి సమాచారాన్ని




పంచుకున్న మంత్రి పొంగులేటి.. ఏప్రిల్ 10 నుండి స్లాట్ వ్యవస్థ ద్వారా 45,191 కి పైగా పత్రాలు నమోదు చేయబడ్డాయని, 94% వినియోగదారులు సంతృప్తితో ఉన్నారని వెల్లడించారు

# అంధకారంలో గద్వాల జిల్లా కేంద్రం

- కొత్త కలెక్టరేట్ భవనం నుంచి జమ్మి చెడు వైపు ఉన్న వెలగని సెంట్రల్ లైటింగ్
- సెంట్రల్ లైటింగ్ వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్న పట్టణ ప్రజలు,ప్రయాణికులు

**జోగులాంబ గద్వాల జిల్లా,జూన్ 01(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి కర్నూలు వైపు వెళ్లే దారిలో వీధిలైట్లు వెలగక అందాకారంలోకి వెళ్లిపోయింది.ఈ సమస్యను పట్టించుకునే నాథుడే లేడని, వీధిలైట్లు (సెంట్రల్ లైటింగ్ ) వెలగకపోవడంతో పూర్తిగా అందాకారంగా ఉందని పట్టణ ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది.కలెక్టరేట్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ (జమ్మిచెడు వైపు) వైపుకు వెళ్లే దారిలో సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంతో గద్వాల పట్టణమంతా



చిమ్మ చీకట్లోలోకి వెళ్లిపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వీధిలైట్లు (సెంట్రల్ లైటింగ్) వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు మరియు వాహనదారులు కోరుతున్నారు.



## ఐజ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఐజ,జూన్ 01(ప్రజాక్షేత్రం):** ఐజ లోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర)పాఠశాలలో,20 సంవత్సరాల కిందట చదువుకున్న 200405 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులంతా కలుసుకొని అప్పటి హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయుల బృందాన్ని,గౌరవిస్తూ విద్యార్థులంతా గురువులకు పాదాభివందనాలు చేస్తూ,పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,ప్రతి తరగతి గదిలో కూర్చొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం ప్రస్తుతం పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకంగా హేమలత మేడం చేతుల మీదుగా ప్రస్తుత హెడ్మాస్టర్ అయినటువంటి రాములు సార్ కి బీరువా బహుమతిగా ప్రధానం చేశారు. అనంతరం శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులందరికీ శాలువ మెమోంటోస్ తో సత్కరించారు. అనంతరం విద్యార్థులంతా గ్రూప్ ఫోటో దిగి నృత్య ప్రదర్శనలతో ఆనంద క్షణాలు గడిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి హెడ్మాస్టర్ అయిన ఎల్లారెడ్డి సార్,తెలుగు పండితులు నాగేంద్ర,హిందీ పండితు ప్రకాష్ రావు,ఇంగ్లీష్ టీచర్ సోలమను ప్రకాష్,బయలాజికల్ సైన్స్ టీచర్ హేమలత మేడం,సోషల్ టీచర్ వెంకటేశ్వర్లు,పిఈటి విజయ్ బాబు,జి సి మద్దిలేటి సార్,మల్లయ్య సార్,బొజ్జన్న సార్,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ కమల్ నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బంగారుపాళ్యం జూన్ 01(ప్రజాక్షేత్రం):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండలంలోని దండువారి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ కమల్ నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకుల అభిమానుల కార్యకర్తల మధ్యలో భారీ కేక్ కట్ చేసి దుస్సాల తో సత్కరించడం చాలా సంతోషంగా ఉందని నాకు వాట్సప్ ల ద్వారా ఫోన్ల ద్వారా వివిధ రకాల మాధ్యమాల ద్వారా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తగ్గువారిపల్లి ఉప సర్పంచ్ లోకనాథ్ నాయుడు, బీసీ రవీంద్ర నాయుడు, ప్రకాష్ నాయుడు, సూరి నాయుడు, చెన్నకేశవ నాయుడు, సుధాకర్ నాయుడు, కుమారస్వామి, హరి టీచర్, కృష్ణమూర్తి నాయుడు, వీర రాఘవులు, శివ, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.





## పొగాకు పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలి..

- పొగాకు కొనుగోలు విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపాలి.
- NHPS జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.

**జోగులాంబ గద్వాల జిల్లా, జూన్ 01(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లాలోని రైతులు పండించిన పొగాకు పంటను పూర్తి మొత్తంలో కొనుగోలు చేయాలని,పొగాకు కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు కష్టపడి పండించిన పొగాకు పంటను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని,రైతులు పండించిన పొగాకు పంటను పూర్తి మొత్తంలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పొగాకు పంటను తీసుకురావడానికి రైతుకు తట్లు ఇవ్వకుండా,తీసుకెళ్లిన తర్వాత గేటు పాస్ ఇవ్వకుండా మరియు మీ గోదాములు నిండాయనే ఉద్దేశంతో నాణ్యతను సాకుగా చూపుతు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని,పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు.అవసరమైతే పొగాకు రైతుల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడానికి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు వెంకట్రాములు, కార్తీక్ గోపాల్ మల్దకల్,ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి పాలకేంద్రంలో ఇద్దరు డైరెక్టర్లు ఎన్నిక...

**డైరెక్టర్లుగా చింతపుల సాయన్న, చేల్పూరి సదానందంలు ఎన్నిక...**

**చిగురుమామిడి జూన్ 01(ప్రజాక్షేత్రం):** మండలంలోని ఇందుర్తి గ్రామంలోని కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంస్థలో ఇద్దరు డైరెక్టర్లను ఎన్నుకున్నట్టు కరీంనగర్ డెయిరీ రూట్ సూపర్వైజర్ అప్పాల మల్లయ్య తెలిపారు.ఆదివారం పాలకేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎంసిసి మేనేజర్ చింతపూల నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ నాగయ్య మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంపొందించుకొని మరింతగా అభివృద్ధి సాధించాలని తెలిపారు. పాల కేంద్రంలో పాల ఉత్పత్తిదారుల ఆకాంక్షలకు అనుగుణంగా సమావేశాలు నిర్వహిస్తూ పాల కేంద్రం అభివృద్ధికి పరస్పరం సహకరించుకోవాలన్నారు. గెలుపొందిన చింతపూల సాయన్నను, చేల్పూరి సదానందములను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తమపై




నమ్మకంతో తమను ఎన్నుకున్న పాల ఉత్పత్తిదారులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. చింతపుల సాయన్న 4సార్లు డైరెక్టర్ గా గెలిచి 20సంవత్సరాలుగా పాల ఉత్పత్తిదారులకు సేవలు అందిస్తున్నారని వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వీర్ల సుగుణ, పోతరవేణి మహేష్, తీగల దశరథం,చింతపుల సాయిలు, చింతపూల లక్ష్మయ్య, హనుమల్ల రాజిరెడ్డి, మాజీ డైరెక్టర్లు పాల ఉత్పత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు మండల అధ్యక్షులు మంజుగల ప్రభుదాస్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు నాగిరెడ్డి గూడా గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు నిర్మాణ రంగంలో కీలకపాత్ర పోషిస్తున్నారని కానీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. లేబర్ లేబర్ సంక్షేమ బోర్డు నుండి ప్రమాదానికి గురైన కార్మికులకు ఆదుకోవాలని అన్నారు, అదేవిధంగా జులై 9న దేశవ్యాప్తంగా సమ్మెలో మొయినాబాద్ మండల పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్, భవాని నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని అన్నారు. నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా జూలై 9న సిఐటియు ఇతర కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె ఉంటుందని మొయినాబాద్ మండల కేంద్రంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి గూడ గ్రామం మాజీ సర్పంచ్ మనోజ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాగిరెడ్డి గూడ కార్యదర్శి, తాళ్లపల్లి శ్రీను మల్లేష్, సాయిబాబా, మల్లయ్య, రమేష్, కే వెంకటేష్, కే అశోక్, జె అశ్విన్, డి రాములు, బి నరసింహ, బి మహేందర్, ఏం అనిల్, టి మల్లేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మాధవ నాయుడు జన్మదిన వేడుకలు

**బంగారుపాళ్యం, జూన్ 01(ప్రజాక్షేత్రం):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండలంలోని వాణిజ్య విభాగ అధ్యక్షుడు మాధవ నాయుడు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకుల అభిమానుల కార్యకర్తల మధ్యలో భారీ కేక్ కట్ చేసి దుస్సాల తో సత్కరించడం చాలా సంతోషంగా ఉందని నాకు వాట్సప్ ల ద్వారా ఫోన్ల ద్వారా వివిధ రకాల మాధ్యమాల ద్వారా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటానని మాధవ నాయుడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తగ్గువారిపల్లి ఉప



సర్పంచ్ లోకనాథ్ నాయుడు, బీసీ రవీంద్ర నాయుడు, ప్రకాష్ నాయుడు, సూరి నాయుడు, చెన్నకేశవ నాయుడు, సుధాకర్ నాయుడు, కుమారస్వామి, హరి టీచర్, కృష్ణమూర్తి నాయుడు, వీర రాఘవులు, శివ, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పథకానికి ఎంపికైన చేర్యాల సిఐ

**చేర్యాల, జూన్ 1 (ప్రజాక్షేత్రం)** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో సి ఐ గా సేవలు అందిస్తున్న శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం అందించబోయే ఉత్తమ సేవా పథకానికి ఎంపిక అయ్యారు.. ఈ సందర్భంగా చేర్యాల సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తమ సేవా పథకానికి ఎన్నికైన సందర్భంగా ఆనందంగా ఉంది అని, ఈ అవార్డు నాపై మరింత బాధ్యత పెంచింది అని చేర్యాల ప్రాంత ప్రజలకు మరింత బాధ్యత తో సేవలు అందిస్తానని తెలిపారు..ఈ సందర్భంగ చేర్యాల సి ఐ శ్రీనివాస్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు..



# ఒంటరిగా తిరగొద్దు.. ఎమ్మెల్యే రాజాసింగ్‌కు పోలీసుల నోటీసులు..

**మంగళహాట్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ మహేశ్.**

**హైదరాబాద్ ప్రజాక్షేత్రం జూన్ 01**బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఒంటరిగా తిరగొద్దని నోటీసుల్లో పేర్కొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ప్రభుత్వం ఇచ్చిన భద్రతా సిబ్బందిని, బుల్లెట్ ప్రూఫ్ కారును వాడుకోవాలని రాజాసింగ్ ను కోరారు పోలీసులు. భద్రతా కారణాల రీత్యా ఒంటరిగా తిరగొద్దని రాజాసింగ్ కు సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న 1+4భద్రతాసిబ్బందిని వినియోగించుకోవాలని రాజాసింగ్ కు చెప్పారు. ఈ మేరకు రాజాసింగ్ కు నోటీసులు ఇచ్చారు మంగళహాట్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ మహేశ్. కాగా, నిన్న తన భద్రతా సిబ్బందిని వదిలి పెట్టి రాజాసింగ్ తన బైక్ పై ఓల్డ్ సిటీలో తిరిగారు. దీంతో పోలీసులు స్పందించారు. సెక్యూరిటీ లేకుండా తిరగవద్దంటూ రాజాసింగ్ కు నోటీసులు ఇచ్చారు. గోశామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆదివారం పాతబస్తీ ప్రాంతంలో బైక్ పై ప్రయాణించారు. ఆవులు, ఎద్దుల దృశ్యాలను స్వయంగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పార్లమెంటరీ నియోజకవర్గంలో బక్రీద్ సందర్భంగా వధ కోసం ఆవు దూడలను అక్రమంగా విక్రయిస్తున్న దృశ్యాలను ప్రజలు, ప్రభుత్వం ముందుంచుతున్నానని తెలిపారు. ”హిందువులకు పవిత్రమైన ఆవు దూడలను బక్రీద్ సందర్భంగా వధ కోసం అమ్ముతున్నారు. ఇది జంతు సంరక్షణ చట్టాలను స్పష్టంగా ఉల్లంఘించడమే. సుప్రీంకోర్టు ఆదేశాలను భేఖాతరు చేయడమే” అని రాజాసింగ్ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, పోలీస్ శాఖ గోవధ నిషేధ చట్టాలు అమలు చేసి గోవధను ఆపాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. తాలాబ్ కట్ట, భవానీ నగర్, చాంద్రాయణగుట్ట, ఇంజన్‌బోలి, బాబా నగర్, బహదూర్‌పురా, సంతోష్ నగర్, యాకుత్‌పురా,



గోల్కొండ, జీరా ప్రాంతాల్లో గోవధకు అమ్మకానికి పెట్టిన ఆవులు, ఎద్దులను వీడియోలో చూపించామన్నారు. గోవధ సమస్య జంతు సంక్షేమ చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా మత సామరస్యానికి విఘాతం కలిగించేదిగా ఉందన్నారు రాజాసింగ్. మీడియా కూడా ఈ సమస్యపై స్పందించాలని, గోవధ నిషేధానికి సహకరించాలని రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం

- **మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**
- **మేనేజర్ రామచందర్ రావును సన్మానించిన చైర్పర్సన్**

**ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01):** ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. శనివారం కొత్తూరు పాత మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మేనేజర్ రామ్ చందర్ రావు పదవి విరమణ సందర్భంగా ఆయనను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే సేవకు కాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్, మాదారం నరసింహ గౌడ్, జండగూడెం కర్ణ శ్రీ సుదర్శన్ గౌడ్, సోమ్లా నాయక్, చంద్రకళ రాజేందర్



గౌడ్, అనిత శ్రీనివాస్ గౌడ్, కమ్మరి జయమ్మ జనార్ధన్ చారి, షాద్ నగర్ మున్సిపాలిటీ పూర్వ కమిషనర్ సిహెచ్ వెంకన్న, కొత్తూరు టిపిఓ వరప్రసాద్, మేనేజర్ జగదీశ్వర్ చారి, అకౌంటెంట్ వనజ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు:గుర్రాల భాస్కర్

మొయినాబాద్ జూన్01(ప్రజాక్షేత్రం):

మండలంలోనికనకమమిడి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్న ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించాలనే దృఢ సంకల్పంతో కనకమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆలూరు సునీత మహేష్ జుంజురు లావణ్య శేఖర్ శ్రీవల్లి కవితా దయాకర్ శేఖర్ కు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ మరీ వంశీధర్ రెడ్డి, ఆలూరి రాములు, గుర్రాల సుహాసిని, గోటూరి వనజ, మరియు కాంగ్రెస్ పార్టీ మొయినాబాద్ మండల వైస్ ప్రెసిడెంట్ మరి రవీందర్ రెడ్డి, పిఎసిఎస్



డైరెక్టర్ పట్ల రాఘవేందర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి,గోటూరు యాదయ్య,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఆతిథ్యానికి రుణపడి ఉంటా..

**హైదరాబాద్ ప్రజాక్షేత్రం జూన్ 01** తెలంగాణలో ఆతిథ్యానికి రుణపడి ఉంటానని మిస్ వరల్డ్ ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని హైదరాబాద్ హైటెక్స్ వేదికగా శనివారం జరిగిన పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 72వ మిస్ వరల్డ్ గెలిచిన ఈ థాయ్ సుందరి మాట్లాడుతూ.. ఈ విజయం తనకు ఎంతో సంతోషం కలిగించిందని చెప్పింది. బ్యూటీ విత్ పర్పస్‌ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొంది. తెలంగాణలో సోషల్ సర్వీస్ చేయనున్నట్లు పేర్కొంది. మిస్ వరల్డ్ కిరీటం అందుకునే సమయంలో భావోద్వేగానికి గురయ్యానని.. అదే సమయంలో షాక్‌కు గురయ్యానని చెప్పింది.

పోటీల్లో తాను మాత్రమే విజేతను కానని.. పోటీదారులంతా తన దృష్టిలో విజేతలేనని చెప్పింది. ఇక్కడ మొదలైన తన ప్రయాణం చాలా అద్భుతమని.. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నానని చెప్పింది. తెలంగాణ ప్రజలు గౌరవ ఆతిథ్యం ఇచ్చారని.. వారిని మరిచిపోలేనని చెప్పింది. తెలంగాణ టూరిజాన్ని ప్రమోటం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పింది. మిస్ వరల్డ్ కావాలన్న తన కల నెరవేరిందని చెప్పింది. హైదరాబాద్ అంటే తనకు ఇష్టమని, తెలంగాణ ఆతిథ్యం బాగుందని చెప్పింది. చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయని.. ఓపల్ ఫర్ హర్ ప్రాజెక్టు కోసం మరింత కృషి చేస్తానని చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా భారీయ చిత్రాలు, నటీనటుల గురించి సైతం థాయ్ సుందరి మాట్లాడింది. భారత్ నుంచి మిస్ వరల్‌డ్‌గా విజయాన్ని అందుకున్న వారిలో ఎవరంటే ఇష్టం అని మీడియా ప్రశ్నించగా.. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమేనని చెప్పింది. తనకు ఇష్టమైన మానుషి చిల్లర్‌ను ఫైనల్‌లో కలిశానని.. అలాగే, తనకు ప్రియాంక చోప్రా సైతం ఇష్టమేనని చెప్పింది. ఆమె నుంచే తాను స్ఫూర్తి పొందానని.. తనకు వీలున్న సమయంలో సినిమాలు చూస్తానని తెలిపింది. పలు బాలీవుడ్ సినిమాలు చూస్తానని.. తనకు అలియాభట్ తెలుసునని చెప్పింది. అలియా నటించిన గంగూబాయి కథియావాడి నాకెంతో నచ్చిందని.. అది మూవీ ప్రేక్షకులను ఆలోచింప చేసేలా ఉందని చెప్పింది.




అయితే, బాహుబలి మూవీ గురించి విన్నానని.. ఆ మూవీ చూడలేదని పేర్కొంది. పోటీలు పూర్తయ్యాక ఆ మూవీని చూడాలని నాకు నేనే ఒట్టు వేసుకున్నానని.. మళ్లీ ఇక్కడికి వచ్చే నాటికి తప్పకుండా ఆ మూవీపై రివ్యూ ఇస్తానని చెప్పింది. అవకాశం వస్తే బాలీవుడ్ సినిమాలో నటిస్తానని.. అదే నాకు ఓ మంచి అవకాశం అవుతుందని చెప్పుకొచ్చింది. మిస్ వరల్డ్ కిరీటం గెలువడం తన జీవితంలో అద్భుతమైన రోజని.. వ్యక్తిగతంగానే కాకుండా థాయ్‌లాండ్ ప్రజలకు మైలురాయిగా అభివర్ణించింది. ఈ విషయంలో తాను గర్వపడుతున్నానని.. మిస్ వరల్డ్ వేదికపై తమ దేశానికి గుర్తింపు లభించిందని పేర్కొంది.



# గునుకులపల్లేలో ఘనంగా పోచమ్మ బోనాలు.

**పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు..**

**చిగురుమామిడి జూన్ 01(ప్రజాక్షేత్రం):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లే గ్రామంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పోచమ్మ తల్లికి బోనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనం నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ళు, బైండ్ల వారి ఆటల మధ్య శివసత్తుల పూనకాలతో గ్రామ శివారులోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని, గొడ్డుగోదా సల్లంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా చిన్న పెద్ద తేడా లేకుండా బంధువులతో కలిసి అమ్మ వారినిదర్శించుకున్నారు. ఆలయం ముందు పట్నం వేసి పోచమ్మ తల్లి చరిత్రను భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ గుణుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంజుల మహేందర్ రెడ్డి, సన్నీళ్ల మల్లేశం, వెన్నం రాజిరెడ్డి,గునుకుల రాజేశ్వర్ రెడ్డి,గునుకుల చంద్రశేఖర్ రెడ్డి,గునుకుల సురేందర్ రెడ్డి,సన్నీల్ల శ్రీనివాస్, గునుకుల రాజిరెడ్డి,గునుకుల లక్ష్మారెడ్డి,బత్తిని నారాయణ గౌడ్, కరివేద రవీందర్ రెడ్డి,వేన్నం తిరుపతిరెడ్డి, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గునుకుల కమలాకర్ రెడ్డి, కాంతాల కిషన్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, శివారెడ్డి, సునీల్ రెడ్డి, కరివేద జగ్గారెడ్డి, కాంతాల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి,మాజీ సర్పంచ్ సాదా శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.




# కూలిన షాద్ నగర్ ఎక్సైజ్ కార్యాలయ పైకప్పు

- **ఎక్సైజ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ కు తీవ్ర గాయాలు**
- **ప్రాణాపాయస్థితిలో ఉన్న కానిస్టేబుల్ హైదరాబాద్ కు ఆసుపత్రికి తరలింపు**

**ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01) :** కాలం చెల్లిన ఎక్సైజ్ ప్రభుత్వ కార్యాలయం భవనం పైకప్పు అకస్మాత్తుగా కొంత భాగం కూలడంతో ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫరూక్ నగర్ లో ఉన్న ఎక్సైజ్ శాఖ కార్యాలయం పైకప్పు కొంత భాగం కూలింది. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విజయకుమార్ పై పడడంతో తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. వెంటనే మిగతా సిబ్బంది గాయపడిన విజయ్ కుమార్ ను ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అతని పరిస్థితి విషమిస్తుండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించనున్నట్లు పేర్కొన్నారు. ఎప్పుడో కాలం చెల్లిన ఎక్సైజ్ శాఖ భవనం పైకప్పు కూలడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. భవనం నిర్మించి చాలా సంవత్సరాలు అయిందని స్థానికులు చెబుతున్నారు. కాలం చెల్లిన భవనం కాబట్టి ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనతో స్థానికులు ఒకసారిగా కంగుతిన్నారు.





# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ పి వెంకట్రాంరెడ్డి

- **ఎమ్మెల్సీ కోదండరాంను కలుసుకొని వినతిపత్రం సమర్పించిన ఉద్యమకారులు**
- **ఎమ్మెల్సీ కోదండరాం అనుకూలంగా స్పందించారని వెల్లడి**

ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01) :

తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా పనిచేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు వాటిని అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తాలూకా చైర్మన్, మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ను హైదరాబాద్ లో కలుసుకుని ఆయనకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా వాటినీ నెరవేర్చాలని ఆయనకు సూచించారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్సీ కోదండరాం సానుకూలంగా స్పందించారని వెంకట్రాం రెడ్డి తెలిపారు. ఉద్యమకారుల డిమాండ్ల గురించి వివరిస్తూ.. నియోజకవర్గ కేంద్రంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. తెలంగాణ ఉద్యమకారులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి. తెలంగాణ ఉద్యమ కారుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. తెలంగాణ ఉద్యమకారుల కొరకు రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. తెలంగాణ ఉద్యమకారులందరికి 250 గజాల ఇంటిస్థలం ఇవ్వాలి. ఉద్యమకారులందరికి గౌరవ భృతి చెల్లించాలి. సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేయాలి. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కారులకు సరైన గౌరవాన్ని ఇవ్వాలి అని డిమాండ్లను ఎమ్మెల్సీకి సమర్పించిన వినతిపత్రంలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ల యాదయ్య యాదవ్, వి శ్రీనివాస్ రెడ్డి సుధాకర్, అతేట్ల రాజు, బాలు నాయక్, జాంగారి నర్సింలు, రవికుమార్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం వికసిత కృషి అభియాన్ సంకల్ప అవగాహన కార్యక్రమం

**ఎం వో యూ వసంత రావు**

**ప్రజాక్షేత్రం, గజ్వేల్ నియోజకవర్గం :**వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్ జగదేవపూర్ మండలంలోని దౌలాపూర్ గొల్లపల్లి గ్రామాల్లో రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం మెదక్ వారి అధ్వర్యంలో వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మెట్ట పరిశోధన కేంద్రం డైరెక్టర్ డా.వి.కె.సింగ్ వనకాలం పంటల యాజమాన్యం గురించి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.అదేవిధంగా కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీకాంత్, శ్రీనివాస్, భార్గవి రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం అందజేస్తున్న సేవాల గురించి, మట్టి పరీక్షల గురించి తెలియచేసారు.ఈకార్యక్రమం లోసి ఆర్ ఈ డి ఏ శాస్రవే త్తాలు , నారం శాస్రవేత్తలు, ఏఈఓ ఎండీ. కలీల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# భగవద్గీత.. ఆయనే విజేత.. 18 అధ్యాయాలు.. 700 శ్లోకాలు..

- **అలవోకగా ఆలపించిన షాద్ నగర్ వాసి ప్యారసాని రాములు..**
- **విశాఖ జిల్లాలో జరిగిన పోటీల్లో బంగారు పతకం..**

**ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01) :** హిందూ జాతికి ధర్మాధర్మ విచక్షణను నేర్పే పవిత్ర గ్రంథం.. పద్యాల మకరందం భగవద్గీత.. అలాంటి గీతలో 18 అధ్యాయాలను, 700 పద్యాలను అలవోకగా ఆలపించి అలరించాడు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జరిగిన పోటీలో విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించాడు. అతని పేరు ప్యారసాని రాములు. లర్న్ గీత అనే ఆన్లైన్ ప్రోగ్రాంలో చేరి భగవద్గీతలోని ఈ అధ్యాయాలను కంఠస్థం చేసిన ఆయన విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన గీతా మైత్రి మిలన్ కార్యక్రమంలో పాల్గొని విజేతగా నిలిచారు. రెండు తెలుగు రాష్ట్రాలకు జరిగిన ఈ పోటీలలో షాద్ నగర్ పట్టణం నుంచి ప్రాతినిధ్యం



వహించి విజేతగా నిలిచిన ఆయన తెలంగాణ పేరును నిలబెట్టారు. ఆదివారం అక్కడ జరిగిన కార్యక్రమంలో గీతా విశారద డాక్టర్ ఆమా గోయల్ చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని, సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి అధ్యక్షుడు టి స్వరాజ్ బాబు, కార్యదర్శి నక్క నర్సింలు ఇతర సభ్యులు ఆయనను అభినందించారు.

# విద్యుత్ షాక్ గుర్రై పాడి ఆవు మృతి

**ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01):** విద్యుత్ షాక్ కు గుర్రై పాడి ఆవు మృతి చెందిన సంఘటన ఫలక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఆగుల నరసింహ అలియాస్ బకని చిన్న నరసింహ కు చెందిన పాడి ఆవు ఆదివారం గ్రామంలో ఉన్న విద్యు త్ ట్రాన్స్ఫార్మర్కు తగలడంతో షాక్ గుర్రై మృత్యువాత పడింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ భద్రతా వలయం లేకపోవడంతో ప్రమాదం సంభవించిందని, చనిపోయిన ఆవు విలువ సుమారు 60 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం రైతును ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## ఆడాల చిరంజీవుల నూతన వస్త్రాలంకరణ మహోత్సవం

**ప్రజాక్షేత్రం, బీఎన్ రెడ్డి(జూన్ 01):** ప్రముఖ సామాజికవేత్త, బీఆర్ఎస్ నాయకులు, ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ ఆడాల వరలక్ష్మి గణేశ్ చిన్నారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం బీఎన్ రెడ్డి నగర్‌లోని స్వేచ్ఛ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిథులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, బంధువులు, ఏవీజీ ఫౌండేషన్ సభ్యులు హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందించారు. సమాజ అభ్యున్నతికి ఇతోధికంగా కృషి చేస్తున్న వరలక్ష్మి గణేశ్ దంపతులపై అభినందనల వర్షం కురిపించారు.



## మానవత్వం చాటుకున్న మాజీ కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి

నాదర్గుల్, జూన్ 01 ప్రజాక్షేత్రం

మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో సంవత్సరం క్రితం చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్ రోడ్ ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి నిస్సహాయంగా రోడ్డు పైన పడుకుని ఉన్న శంకర్ కు అనాథ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించారు.నిన్నటి రోజు రాత్రి అతని ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయారు. అతని సంబంధికులు ఎవరూ లేకపోవడంతో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి సాంప్రదాయబద్దంగా సొంత కొడుకులా తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ అనాథ దహన సంస్కారాలకు పూర్తి ఖర్చు నాదర్గుల్ మాజీ కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి అందించి, మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజుల్లో సొంత తల్లిదండ్రులనే పట్టించుకోని పరిస్థితుల్లో,ఎవ్వరు లేని అనాథలకు అన్ని తానై కంటికి రెప్పలా చూసుకుంటున్న గట్టు గిరిని అభినందించారు. అనాథలకు ఎంతో గొప్ప సేవా కార్యక్రమాలు అందిస్తున్న గట్టు గిరిపై నాదర్గుల్ ప్రజలు హర్షం వ్యక్తపరిచారు.

## నేటి నుండి బడంగ్ పేట్ లో వంద రోజుల తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- 50 అంశాలపై ప్రణాళికలు
- బస్తీలో ఉచిత వైద్య శిబిరాలు
- కమిషనర్ పుష్పల సరస్వతి వెల్లడి

మహేశ్వరం జూన్ 01 ప్రజాక్షేత్రం



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని జూన్ 2 తేదీన వేడుకలు అంగరంగ వైభవంగా చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ కమిషనర్ పుష్పాల సరస్వతి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగానే కమిషనర్ పుష్పల సరస్వతి కార్పొరేషన్ సంబంధించిన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో 50 అంశాలను పొందుపరిచి కార్యక్రమం చేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా మొదటి రోజు జూన్ రెండో తేదీన కార్యాలయం వద్ద ఉదయం 8 గంటల 45 నిమిషాలకు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరవుతారని,అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు, శానిటేషన్, మున్సిపల్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పుష్పల సరస్వతి తెలిపారు. ప్రతి రోజు ఒక అంశం పైన కార్యక్రమాలు చేస్తామని,అందులో భాగంగానే బడంగ్పేట్ నుండి గాంధీ నగర్ చౌరస్తా వరకు రోడ్డు మధ్యలో పూల మొక్కలను నాటించి వనమహోత్సవం కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రతి రోజు డివిజన్లో కొన్ని కాలనీలను ఎంపిక చేసుకొని పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు,బస్తీలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి సర్వే చేసి ఇంటి నెంబర్లు లేని వారికి ఇంటి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని,ట్రేడ్ లైసెన్స్ ఇవ్వడం రాజీవ్ యువ వికాసం చెక్కులు కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అందరి సహకారంతో విజయవంతం చేయాలని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంసీ శ్యాంసుందర్ మేనేజర్ నాగేశ్వరరావు, ఆర్ఓ వేణు గోపాల్ రెడ్డి శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి, అభినదించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01) :


మియాపూర్ డివిజన్ పరిధిలోని మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన అపార్ట్మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను గాంధీ శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు అపార్ట్మెంట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు అపార్ట్మెంట్ వాసులందరికి ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ అపార్ట్మెంట్ సమస్యలపై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి అపార్ట్మెంట్ అభివృద్ధికి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన అపార్ట్మెంట్ గా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. మందాడి మాగ్నస్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అపార్ట్మెంట్ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, అపార్ట్మెంట్ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందాడి మ్యాగ్నస్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, వెంకట్, నాగరాజు, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ దుకాణలలో నిత్యావసర సరుకుల పంపిణీ

- అక్రమ రవాణా అడ్డుకునేందుకే మళ్లీ పాత విధానం
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ


**ప్రజాక్షేత్రం, జగ్గంపేట, కిర్లంపూడి( జూన్ 1):** కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని జగ్గంపేట నియోజకవర్గంలోజగ్గంపేట మండలం జగ్గంపేట, కిర్లంపూడి మండలం సోమవరం గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకులనుపాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు.వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు.ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు.దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా బియ్యం, పంచదార తదితర వస్తువులు అందించాలని తూనికలు కొలతలలో గాని, ప్రజలకు రేషన్ ఇవ్వకపోయినా పీడీ యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను, లబ్ధిదారులు బియ్యం అమ్మితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అత్తులూరి నాగబాబు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, పాండ్రంగి రాంబాబు, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్, ముండ్రు ఎర్రబాబు, వెంట్రా ప్రగడ రాంపండు, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్మికుల సంక్షేమం కోసం, ఐక్యత కొరకు, నిరంతరం కృషి చేయాలి

- ఐక్యతతోనే అన్నీ సాధ్యం.
- సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నడికుడ ఆంజనేయులు యాదవ్

**ప్రజాక్షేత్రం,రంగారెడ్డిబ్యూరో(జూన్01):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో సెంట్రింగ్ అసోసియేషన్ కార్యాలయంలో నెలవారిసమావేశంజరిగింది.ఈసమావేశంలోసెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నడికుడ ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ.. అనేక ప్రయాసలకు ఓర్చి సెంట్రింగ్ అసోసియేషన్ కు ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని, ఇంకా పనులు పూర్తి స్థాయిలో కాకపోవడం కొంత సమయం పడుతుందని అన్నారు. ముఖ్యంగా అందరం ఐక్యంగా ఉండబట్టే కార్యాలయం పూర్తి చేయగలిగామని, ఇదే ఐక్యతను కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నడికూడ ఆంజనేయులు యాదవ్, టేకులపల్లి నర్సింలు, పాత్లావత్ భాస్కర్, పాత్లావత్ రమేష్‌నాయక్,కెనర్సింలు,కెరాజు,అలీభాయ్, రవి, మధు, నరసింహ, చందు, లక్ష్మణ్, గిరి తదితరులు పాల్గొన్నారు.



## అఖిల భారత, తెలంగాణ శరీర అవయువ ధాతల సంఘం ఆధ్వర్యంలో 30 మంది గాంధీ మెడికల్ కాలేజీకి దానం




### దానం చేసిన వారిని అభినందించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

**ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01) :** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడలో గల మై హోమ్ జ్యూవల్ అపార్ట్మెంట్స్ క్లబ్ హౌస్ లో అఖిల భారత శరీర అవయవధాతల సంఘం, తెలంగాణ శరీర అవయవధాతల సంఘం ఆధ్వర్యంలో 30 మంది గాంధీ మెడికల్ కాలేజీకి తమ టోటల్ బాడీస్ ను డొనేట్ చేసిన సందర్భంగా వారిని అభినందిస్తూ అభినందన పత్రాలు, డోనర్ కార్డులను పీఏసీ చైర్మెన్ అరెకపూడి గాంధీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, విశిష్ట అతిథిగా డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి, ఆత్మీయ అతిథులుగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డా.కాట్రగడ్డ భారతి, గురు ప్రకాష్, అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రశాంత్, సంఘ ఉపాధ్యక్షురాలు, చాపరాల ఇందిర, సహాయ కార్యదర్శులు రజని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. మరణం తరువాత జీవించండి అన్న నినాదం సామాజిక సేవా జీవితంలో ఎన్నడూ వినలేదని, వట్టి స్లోగన్ ఉంటే సరిపోదు ఆ ఆశయాన్ని ఆచరణలో పెట్టడానికి ఒక సంస్థ కావాలి అందుకోసం సీతామహాలక్ష్మీ వ్యవస్థాపక అధ్యక్షురాలుగా అఖిల భారత శరీర అవయవదాతల సంఘం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఒకే సారి 30 మంది ధాతలు దేహ దానానికి ముందుకు రావడం చాలా గొప్ప విషయమని తెలియజేశారు. సంఘం వాళ్ళు చేస్తున్న సేవ చాలా గొప్పదని ఇది రాష్ట్రవ్యాప్తంగానే కాక దేశవ్యాప్తంగా కూడా వ్యాపించాలని, ఇది చాలా గొప్ప మానవతా హృదయంతో చేస్తున్నటువంటి సేవ అని అన్నారు. ఇలాంటి సేవలు చేయడానికి సామాన్యులు ఎవరూ కూడా ముందుకు రారు ఇలాంటి మహోన్నతమైన సేవ చేస్తున్న వీరందరూ కూడా చాలా గొప్పవారని అభినందించారు. అవయవధాతల గురించి అసెంబ్లీలో చర్చ జరిగి బిల్ పాస్ చేయడం జరిగింది జీవో రాలేదని ఆ జీవో రావడానికి తన వంతు సహాయం తప్పక చేస్తానని సభాముఖంగా మాట ఇవ్వడం జరిగిందన్నారు. సంఘ సభ్యుల యొక్క కోరిక మేరకు వారి క్యాంపు కార్యాలయంలోనే సంఘానికి ఆఫీసు కేటాయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. సంఘానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కూడా తన వంతు సహాయం సహకారాలు తప్పక అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ..ఇంత పెద్ద కార్యక్రమం తమ ఆధ్వర్యంలో తమ కమ్యూనిటీలో జరగడం చాలా సంతోషంగా ఉంది కాబట్టి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కూడా తాను అండదండగా ఉంటానని సంఘానికి మాట ఇవ్వడం జరిగింది. ఇన్ని సంవత్సరాల నుంచి కూడా అవయవదానం దేహదానాల మీద రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కూడా ఒకటేసారి 30 మంది దేహదానానికి ముందుకు రావడం ఆ కార్యక్రమానికి మై హోమ్ జువెలర్స్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉందని ఇది మరికొందరికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి అన్నారు. ఇంతమంది ఒకేసారి దేహదానానికి ముందుకు రావడం ఎంతో చరిత్రను సృష్టించిందని డా.కాట్రగడ్డ భారతి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, మల్లేష్ గుప్తా, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.






## ఛలో ఇందిరాపార్క్

- తెలంగాణ జాగృతి నిరసన దీక్షను విజయవంతం చేయాలి
- షాద్నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా

**ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01) :** షాద్నగర్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ జాగృతి షాద్నగర్ శాఖ ఆధ్వర్యంలో జూన్ 4 వ తేదీన నిర్వహించే నిరసన దీక్ష పోస్టర్ ను తెలంగాణ జాగృతి షాద్నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జాగృతి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల కేంద్రాల నుంచి తెలంగాణ జాగృతి నాయకులు మహిళలు పాల్గొని కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని లక్షల ఎకరాలకు నీటిని తీసుకొచ్చి మన తెలంగాణను పచ్చని మాగానం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు. కావున ఈ యొక్క నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు మన జాతిపిత కేసీఆర్ తరపున పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఉదయ్, సునీల్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీను, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01):

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం మహోత్సవంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, పూజిత జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, బొంతు శ్రీదేవి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మంత్రి ప్రగడ సత్యనారాయణ, సంగారెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు నాయక్, నరేందర్ బల్లా, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## షాద్ నగర్ లో రూ.7.5 లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాల పట్టివేత


ప్రజాక్షేత్రం, రంగారెడ్డి బ్యూరో (జూన్ 01) :

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో రూ.7.5 లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు నమ్మదగ్గ సమాచారం మేరకు మేడ్చల్ ఎస్ఓటి ఎస్సై ధనుంజయ, స్థానిక ఎస్సై శరత్, వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ ఏడి నిశాంత్ కుమార్ సంయుక్తంగా షాద్ నగర్ పరిగి రోడ్డు బకర్మన్ గార్డెన్ ఆపోజిట్ లోని ఖాళీ స్థలం దగ్గర నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని సమాచారం అందింది. అక్కడ ఆపి ఉన్న హోండా మొబిలియో ఏపీ 03 బిఏల్ 5204 నంబరు గల వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 300 కిలోల నిషేధించిన పత్తి విత్తనాలను గుర్తించడం జరిగిందనీ వ్యవసాయ అధికారి తెలిపారు. వీర వసంత రావు అనే వ్యక్తి అమరావతి మండలం పల్నాడు జిల్లా నుండి చంద్రలపాడు గ్రామము, ఎన్టీఆర్ జిల్లా వాస్తవ్యుడు అయిన జంపాని నాగేశ్వర్ రావు పరిగి పట్టణంలో ఉంటూ వికారాబాద్ మండలం ధ్యాచెర్ల గ్రామములో పొలం కౌలుకు తీసుకోని నిషేదిత పత్తి విత్తనాలను సాగు చేస్తూ పక్క రైతులకు అమ్మడానికి షాద్ నగర్ లోని పరిగి రోడ్ లో గల బక్కర్మన్ గార్డెన్ ఆపొసిట్ లో గల కాళీ స్థలంలో ఈ నిషేధిత పత్తి విత్తనాలను ముగ్గురు రైతులకు అంటగట్టడానికి చూడగా పోలీసు మరియు వ్యవసాయ శాఖ వారు పట్టుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో షాద్ నగర్ ఇన్చార్జ్ ఏడి అగ్రికల్చర్ నిశాంత్ కుమార్, ఫరూక్ నగర్ వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, ఎస్సై శరత్, మేడ్చల్ ఎస్ఓటి ఎస్సై ధనుంజయ పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

## హాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోన్న

# కల్కి బ్యూటీ


బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ ఇటీవల కాలంలో తన ప్రతిభతో దక్షిణాది, బాలీవుడ్ సినిమాలతో పాటు ఇప్పుడు హాలీవుడ్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో దిశా పటానీకి హాలీవుడ్ లో ఛాన్స్ వచ్చింది. దిశా పటానీ హాలీవుడ్‌లో 'హోలీ గార్డ్స్' అనే సుపర్‌నాచురల్ యాక్షన్‌థ్రిల్లర్ సినిమాతో ఎంట్రీ ఇవ్వనుంది. ఈ సినిమాకు ఆస్కార్ విజేత, ప్రముఖ నటుడు కెవిన్ స్పేసీ దర్శకత్వం వహిస్తున్నారు. 'బియాండ్ ది సీ' (2004) తర్వాత నటన, నిర్మాణంపై దృష్టి సారించిన కెవిన్ స్పేసీ, దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కెమెరా వెనుకకు వచ్చి ఈ సినిమాని రూపొందిస్తున్నారు. మెక్సికోలో షూట్ చేసిన ఈ సినిమాలో దిశా ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనుంది.దిశా పటానీ టాలీవుడ్‌లో "లోఫర్" సినిమాతో అడుగుపెట్టినప్పటికీ, ఆ సినిమా ఆశించిన విజయం సాధించలేదు. అయినప్పటికీ బాలీవుడ్‌లో 'బాఘీ 2', 'భారత్', 'మలంగ్' వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకుని తన రేంజ్‌ను పెంచుకుంది. ఇటీవల ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2898 AD' సినిమాతో దిశా మరోసారి దక్షిణాది ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సైన్స్ ఫిక్షన్ సినిమాలో ఆమె పాత్ర, లుక్‌కు మంచి ఆదరణ లభించింది. ఈ హాలీవుడ్ ఛాన్స్ తో దిశా పటానీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలనే పట్టుదలతో ఉంది.



## మలయాళ కుట్టికి పెరుగుతున్న డిమాండ్..

మలయాళం బ్యూటీ సంయుక్త మీనన్‌కు రోజురోజుకు డిమాండ్ పెరుగుతోంది. ఈ బుద్ధుగుమ్మతో పనిచేయడం కోసం డైరెక్టర్లు, స్టార్ హీరోలు కూడా ఆసక్తి చూపుతున్నారు. టాలీవుడ్ లక్కీ బ్యూటీ సంయుక్త మీనన్ తెలుగు ప్రేక్షకులను పలకరించి ఏడాది కావొస్తుంది. 'బింబిసార','సార్', 'విరూపాక్ష' వంటి వరుస భారీ హిట్స్‌తో, తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్ గా మారిపోయిన ఈ ముద్దుగుమ్మ. 'డెవిల్' మూవీ ఫ్లాప్ అందుకున్నప్పటికి వరుస సినిమాలు కమిటౌతుంది. కానీ ఆల్రెడీ చేస్తున్న సినిమాల అప్డేట్స్ బయటకు రావడం లేదు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని ఫిక్స్ అయిన సంయుక్త.. డిమాండ్ ఉన్నప్పుడే వరుస చిత్రాలకు కమిటవుతోంది. చకా చకా సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ.. ఫెల్యూర్ హీరోయిన్లకు టఫ్ కాంపిటీషన్ ఇస్తోంది. టాలీవుడ్... బాలీవుడ్ నుండి మాలీవుడ్ వరకు అవకాశాలు వచ్చి పడుతున్నాయి. కాగా తెలుగులో ఇప్పటికే 'నారీ నారీ నడుమ మురారీ', 'స్వయంభు', 'హైంధవ', 'అఖండ2'తో పాటు నిర్మాతగా మారి నటిస్తోన్న 'రాక్షసి' కూడా షూటింగ్ దశలోనే ఉన్నాయి. బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు రెండు సినిమాలో నటిస్తుంది. ఇవి కూడా సెట్స్ పైనే ఉన్నాయి. ఇవే కంప్లీట్ కాలేదు అనుకుంటే.. రీసెంట్‌గా లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్శల్‌లో తెరకెక్కుతోన్న 'బెంజ్' చిత్రానికి కమిటయ్యింది. 'సార్' తర్వాత ఆమె నటిస్తున్న తమిళ్ మూవీ ఇదే. ఇవన్నీ షూటింగ్ దశలో ఉండటంతో సిల్వర్ స్క్రీన్ పై కనిపించడం లేదు అమ్మడు.






## పెళ్లి చేసుకోబోతున్నా శ్రీలీల..

టాలీవుడ్ యువ కథానాయిక శ్రీలీల తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన స్టోరీలు, ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో శ్రీలీల చెంపలకు పెద్దలు పసుపు పూసి ఆశీర్వాదాలు అందజేస్తున్న ఫొటోల్లో కనిపిస్తున్నాయి. "ఈరోజు నాకు బిగ్ డే" అంటూ ఆమె ఈ ఫోటోలను షేర్ చేసి "కమింగ్ సూన్" అనే హింట్ ఇవ్వడంతో నెటిజన్లలో ఊహాగానాలు మొదలయ్యాయి. చాలామంది శ్రీలీల సైలెంట్‌గా పెళ్లి చేసుకోబోతుంది అని అందుకే హల్దీ ఫంక్షన్ చేసుకుంది అని కామెంట్స్ చేస్తున్నారు.

అయితే అసలు విషయం ఏంటి అంటే .. శ్రీలీల పుట్టినరోజు జూన్ 14. అయితే తెలుగు తిథుల ప్రకారం ఈ ఏడాది ఆమె బర్త్‌డే వేడుకలను కాస్త ముందుగానే అంటే మే 30 నాడు జరుపుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆమె తల్లి, సినీ పరిశ్రమలోని కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులను ఆహ్వానించి సందడిగా వేడుకను నిర్వహించారు. శ్రీలీల కుటుంబం ఏ సందర్భమైనా సంప్రదాయబద్ధంగా జరుపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తుంది. అందుకే పుట్టినరోజును కూడా తిథుల ప్రకారం ముందస్తుగా నిర్వహించి, పెద్దలు పసుపు పూసి ఆశీర్వాదాలు అందజేశారు. అమెరికాలో జన్మించి, బెంగళూరులో పెరిగిన శ్రీలీలకు సంప్రదాయాలపై గాఢమైన మమకారం ఉంది. ఆమె చిన్నతనం నుండి భరతనాట్యంలో శిక్షణ పొందింది. ఈ క్రమంలోనే పుట్టినరోజు వేడుకలను తిథుల ప్రకారం ముందస్తుగా నిర్వహించడం ఆశ్చర్యం కలిగించినప్పటికీ, అభిమానులు ఆమె సంప్రదాయ ప్రేమను మెచ్చుకుంటున్నారు.



## మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్న

# మాటమాంత్రికుడు

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అదిరిపోయే కాంబినేషన్ ను సెట్ చేసాడు. అల్లు అర్జున్ – రామ్ చరణ్ లతో భారీ మల్టీస్టారర్ సినిమాని తెరకెక్కించాలని త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నారని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. త్రివిక్రమ్ ఈ సినిమా కోసం ఒక పవర్‌ప్యాక్డ్ కథను సిద్ధం చేస్తున్నారట. ఇది ఒక పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా కావచ్చని, అల్లు అర్జున్ మరియు రామ్ చరణ్‌లకు సమాన ప్రాధాన్యత ఉన్న పాత్రలతో రూపొందుతోందని టాక్. త్రివిక్రమ్ మార్క్ డైలాగ్స్, ఎమోషనల్ డెప్త్, మరియు హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఈ చిత్రం అభిమానులకు విందు చేయనుందని అంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను గీతా ఆర్ట్స్ మరియు హారిక & హాసిని క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించే ఛాన్స్ ఉందని సమాచారం. బడ్జెట్ విషయంలో కూడా ఎలాంటి రాజీ పడకుండా సుమారు 300 కోట్ల రూపాయలతో ఈ సినిమాను గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారట. అల్లు అర్జున్‌తో గతంలో 'జులాయి', 'సన్ ఆఫ్ సత్యమూర్తి', 'అల వైకుంఠపురములో' వంటి హిట్ సినిమాలను త్రివిక్రమ్ తీసాడు. ఈ సినిమా 2027లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330